జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :211 పేజీలు 8 వెల : 5
శనివారం 12 ఏప్రిల్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి
పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

| తారీఫ్ | బ్లాక్ & వైట్ పేజీ |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# బిసిల అభ్యున్నతికి అందరం కృషి చేస్తున్నాం






**టిడిపికి ముందునుంచీ బిసిల వెన్నుదన్ను**
**అగరిపిల్ల వద్దమాఉలో బిసిలతో ప్రజావేదిక**
**పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు**
**కులవృత్తుల వారికి అండగా నిలిచామన్న సిఎం చంద్రబాబు**

ఏలూరు: టిడిపికి మొదటి నుంచీ వెన్నెముక బీసీ వర్గాలేనని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు. తనతో పాటు ప్రధాని మోడి, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కలిసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో బీసీ వర్గాలతో నిర్వహించిన
ప్రజావేదికలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... బీసీలకు కార్పొరేషన్లు పెట్టి ఆయా వర్గాలకు మేలు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ హయాంలో బీసీ గురుకులాలు వచ్చాయని తెలిపారు. విదేశాల్లో చదువుకునే వారికి రూ.15 లక్షల సాయం అందిస్తున్నామన్నారు. సివిల్స్, గ్రూప్స్ రాసేవారికి అండగా ఉన్నామన్నారు. అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు- చేస్తున్నామని వెల్లడించారు. బ్యాచ్‌కు 500 మందికి చొప్పున శిక్షణ ఇస్తామన్నారు. ఆదరణ-3 కింద ఏటా రూ.వెయ్యి కోట్లు- ఖర్చు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. నేతన్నలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇల్లు కట్టుకునే వెనుకబడిన వర్గాలకు అదనంగా రూ.50వేలు ఇస్తామన్నారు. ఎస్సీల ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానల్స్ మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రసంగించారు. మహాత్మా జ్యోతిరావు పులే జయంతి కార్యక్రమంలో భాగంగా సీఎం అక్కడికి వెళ్లారు. గ్రామంలో కులవృత్తులు చేసుకునేవారి ఇళ్లకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నక్కబోయిన కోటయ్య ఇంటితో పాటు ఆయన పశువుల పాకను పరిశీలించారు. అనంతరం బీసీ వర్గానికి చెందిన బత్తుల జగన్నాథం క్షౌరశాలను చంద్రబాబు పరిశీలించి ఆయనతో మాట్లాడారు. జగన్నాథం ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక పరికరాలతో కూడిన
కిట్‌ను ఆయనకు సీఎం బహూకరించారు. అనంతరం ఆగిరిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ప్రజావేదిక వద్దకు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. మహాత్మా జ్యోతిబా పులే
విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత అక్కడ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో యాదవ సంఘం నేతలు సీఎంకు గొర్రె పిల్లను బహూకరించారు. అంతకుముందు హెలిప్యాడ్ వద్ద సీఎంకు మంత్రులు పార్థసారథి. సవిత, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సీఎంను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.



## నేడు ఎపి ఇంటర్ ఫలితాల ప్రకటన

అధికారిక వెబ్‌సైట్..
వాట్సాప్‌లో వెల్లడి
ఫలితాలపై సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన లోకేశ్

## మాతృభాషకు విద్యార్థులను దూరం చేయొద్దు
ఎక్స్‌లో పోస్ట్ చేసిన వెంకయ్యనాయుడు



2లో..

## అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం



2లో..

**2036 ఒలంపిక్స్ కోసం భారత్యత్నం**
**విపక్షాలది కుటుంబ రాజకీయం**
**వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం**
**వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం**
**ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా**

. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు.

## మంగళగిరిలో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాల

**అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు**
**ఇళ్ల పట్టాల పంపిణీలో నారా లోకేశ్ వెల్లడి**



అమరావతి: లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ పేరిట నూతన విద్యా విధానానికి శ్రీకారం చుడుతున్నామని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాలను మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ఓ క్రమపద్ధతిలో నెరవేరుస్తోందని అన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ నిలబెట్టుకుంటామని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళగిరికి మంజూరైన ఆంధ్రప్రదేశ్‌లో తొలి వందపడకల ప్రభుత్వ ఆస్పత్రికి 13వ తేదీన శంకుస్థాపన చేస్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ప్రతిపక్షంలో ఉండగానే మంగళగిరి కోసం సొంత ఖర్చులతో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే... అధికారంలో ఉండగా ఇంకెంత చేయగలనో ఆలోచించాలని అన్నారు. మంగళగిరిలో పోటీ చేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం తన జీవితాన్నే మార్చేసిందని చెప్పారు. మంగళగిరిలో నాల్గో రోజు 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. పేదలకు మంత్రి నారా లోకేష్ శాశ్వత ఇంటి పట్టాలు అందజేస్తున్నారు. రత్నాల చెరువుకు చెందిన 600 మందికి, తాడేపల్లిలోని మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి నారా లోకేష్ పంపిణీ చేశారు.

## పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన కెసిఆర్ కుటుంబం

ఫార్ములా రేస్ కేసులో కెటిఆర్ అరెస్ట్ కాక తప్పదు
కెసిఆర్ కుటుంబ దోపిడీపై సిబిఐ విచారణ జరపాలి
పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



2లో..

## రజతోత్సవ సభకు అనుమతి నిరాకరణపై హైకోర్టుకు భారాస.. విచారణ వాయిదా

హైదరాబాద్: ఎల్కతుర్తిలో భారాస రజతోత్సవ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఆ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ నెల 17కి వాయిదా వేసింది. సభకు అనుమతిచ్చేలా పోలీసులను ఆదేశించాలంటూ భారాస నేతలు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నెల 27న ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా దీన్ని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి, వరంగల్ సీపీ, కాజీపేట ఏసీపీని భారాస ప్రతివాదులుగా చేర్చింది. దీంతో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి హోంశాఖ తరఫు న్యాయవాది సమయం కోరారు. ఈ నెల 21 వరకు గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సభకు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది కదా అని హైకోర్టు ప్రశ్నించింది. ఈ నెల 17 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది



## కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు



ఆర్థిక నేరానికి తెరలేపిన రేవంత్ ప్రభుత్వం
400 ఎకరాలు పక్కాగా అటవీ భూములే
దానిపై రుణాలు ఎలా తెచ్చరో చెప్పాలి
దీనిపై సిబిఐ విచారణ జరగాల్సిందే
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ డిమాండ్

2లో..

## మాతృభాషకు విద్యార్థులను దూరం చేయొద్దు

హైదరాబాద్:తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ భాషగా సంస్కృతం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వచ్చిన వార్తలు విని విచారించానని మాజీ
ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మార్కుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటే మాత్రం పునరాలోచన చేయాలని కోరారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.
విద్యార్థులను మన మాతృభాషకు దూరం చేయడం మంచిది కాదు. సంస్కృతాన్ని బోధించడంలో తప్పు లేదు.. అదే సమయంలో మనదైన సంస్కృతిని అందిపుచ్చుకునే దిశగా అమ్మ భాష ఆలంబనగా నిలుస్తుంది. అందుకే జాతీయ విద్యావిధానం - 2020 సైతం దానికి ప్రాధాన్యత ఇచ్చింది. ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకుని, విద్యార్థులను మాతృభాషకు మరింత చేరువ చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## నేడు ఎపి ఇంటర్ ఫలితాల ప్రకటన

అమరావతి: ఏపీలో శనివారం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల పరీక్షల ఫలితాలు విడుదల చేస్తామన్నారు. విద్యార్థుల తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చునని తెలిపారు. మన మిత్ర వాట్స్ యాప్ నంబర్‌కు 9552300009లో కూడా ఫలితాలు తెలుసుకోవచ్చునని చెప్పారు. అందరికి మంచి ఫలితాలు రావాలని కోరుకుంటూ మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు చెప్పారు. కాగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి1న ప్రారంభం అయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు.మార్చి 20వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. ఇప్పటికే ఇంటర్ పరీక్షల మూల్యాంకనం వేగంగా కొనసాంది. ఏప్రిల్ 6 నాటికి మూల్యాంకనం పూర్తి చేశారు. ఆ తర్వాత ఫలితాలను కంప్యూటరీకరణ చేసేందుకు 5-6 రోజుల సమయం పట్టింది. తొలిరోజు మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ భాషపై పరీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యార్థులకు రోజు మార్చి రోజు పరీక్షలు జరిగాయి. ఈ క్రమంలో అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 1,535 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 10.58 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు- చేసి ఆన్‌లైన్‌లో ఉన్నతాధికారుల కార్యాలయాలకు అనుసంధానం చేశారు. పరీక్షా కేంద్రాలను 'నో మొబైల్ జోన్'గా ప్రకటించారు. ఈ సంవత్సరం -టె-న్త్, ఇంటర్ హాల్‌టికెట్లు- విడుదల చేసినట్టుగానే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫలితాలు కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేశారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు తమ ఫలితాలను చూసుకోవచ్చు. ఇకపోతే తెలంగాణలో ఇంటర్ పరీక్షలు మార్చి 5న మొదలై 25వ తేదీతో ముగిసాయి. ప్రస్తుతం మూల్యాంకన పక్రియ వేగంగా కొనసాగుతోంది. ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు విడుదల చేయనున్నట్లు- తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారిక వర్గాల సమాచారం.

## పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన
## కెసిఆర్ కుటుంబం

**హైదరాబాద్:** ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ దోపిడీని భరించ లేకనే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్ట్‌కు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా?.. దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని.. ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని పేర్కొన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు. సగం సగం తెలుసుకొని రాజకీయ లబ్ది కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కుల గణన వల్ల బీఆర్ఎస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో ఎన్నివేల ఎకరాలను కొల్లగొట్టారో తెలియదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.రైతులు బాగు పడుతుంటే
కేటీఆర్‌కి కడుపు నొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు. ఏఐ టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. తెలంగాణకి ఉద్యోగాలు రాకూడదా? అంటూ బీఆర్ఎస్ నేతలు సూటిగా ప్రశ్నించారు.

## గోవధ శాలగా మారిన ఎస్వీ గోశాల

తిరుపతి: ఎస్వీ గోశాల గోవధ శాలగా మారింది.. ఇది సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన పాపమే అంటూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలోమీడియాతో మాట్లాడిన ఆయన.. గోవులు దేవుళ్లతో సమానం.. టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ గోశాలలో గోవులు దారుణంగా చనిపోతున్నాయి.. వెంకటేశ్వర స్వామికి ప్రీతికరమైనది గోమాత.. హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయం అంటున్న ఎన్డీఏ ప్రభుత్వంలో వందకు పైగా గోవులు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.. టిటిడి అధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ గోశాలలో గత మూడు నెలలుగా వందకుపైగా ఆవులు చనిపోతున్నా.. పట్టించుకోకుండా ఉన్నారు.. ఎస్వీ గోశాలలో గోవులను దుస్థితి దారుణంగా ఉంది. వందకు పైగా ఆవులు చనిపోయాయి.. ఆ లెక్కలు, ఆవుల మృతి బయటకు రాకుండా చూశారు.. కనీసం పోస్టు మార్టం లేకుండా గుట్టుచప్పుడు కాకుండా తరలించారు. ఈ మహాపాపం టిటిడిది, ప్రభుత్వానిది కాదా అని నిలదీశారు. గోశాలపై పర్యవేక్షణలో అధికారి లేకపోవడం తోనే ఈ దుస్థితికి కారణం అన్నారు కరుణాకర్‌రెడ్డి.. గోవుల మరణాలపై విచారణ జరిపించాలని డిమాండ్
చేసిన ఆయన.. ఎస్వీ గోశాల నుండి తిరుమలకు పాలు వెళ్తాయి.. స్వామి వారికి నైవేద్యంగా వెన్న ఇక్కడ నుండి ఇస్తారు.. వైసీపీ పాలనలో గుజరాత్, రాజస్థాన్ సహా ఇతర రాష్ట్రాల నుండి ఆవులను తీసుకొచ్చి స్వామి వారి సేవలు అందించాం.. 580 ఆవులను మా ప్రభుత్వంలో తీసుకొచ్చాం... వైసిపి పాలనలో 1500 లీటర్ల పాలు తిరుమలకు రోజు అందించాం.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఐదు వందల లీటర్ల పాలు తిరుమలకు వెళ్లడం లేదని విమర్శించారు.. అయితే, పవన్ కల్యాణ్, చంద్రబాబు.. జగన్ పై అసత్య ప్రచారం చేశారు.. కానీ, హిందు ధర్మాన్ని కాపాడింది జగన్.. కూటమి ప్రభుత్వం టిటిడి ఎస్వీ గోశాలనే రక్షించలేకపోయారు.. అక్కడి అధికారుల నిర్లక్ష్యంతోనే గోవులను చనిపోయాయి... ఇప్పటి వరకు టీ-టీ-డీ జేఈవో, సీవీ ఎస్వీ సహా ఇతర అధికారులను నియమించలేదు... తొక్కిసలాట ఘటనలో ఏమాత్రం సంబంధం లేని ఎస్వీ గోశాల డైరెక్టర్ హరినాథ్ రెడ్డి కావాలనే సస్పెండ్ చేసి.. ఇప్పుడు గోవుల మృతికి చంద్రబాబు కారణం అయ్యారని దుయ్యబట్టారు..

# అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం



వారణాసి: భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు.
శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఫులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజినల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు



**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగు తున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు
కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. బీజేపీ ఎంపీ సారధ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచితి లబ్ధి చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నాం. 400 ఎకరాలకు టీ-జీఐఐసీకి యజమాని కాదు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ తాకట్టు- పెట్టింది. మోసపూరిత భూమిని తాకట్టు పెట్టుకుని బ్యాంకు రుణం ఇచ్చింది. 400 ఎకరాల భూమి విలువ రూ.5,239 కోట్లు- అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెబుతున్నది. అదే భూమి విలువ రూ.30 వేల కోట్లు- అని రెవెన్యూ శాఖ చెప్పింది. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుందని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటిగేషన్ భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.



# తహవ్వుర్ హుస్సేన్ రాణాను
# అప్పగించడం

న్యూఢిల్లీ: ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణాను ఎట్టకేలకు భారత్‌కు తీసుకుని రావడం ఓ రకంగా భారత్ దౌత్య విజయంగా చెప్పుకోవాలి. వివిధ దేశాలతో దౌత్యపరంగా అనుసరిస్తున్న వ్యవహారాలను గమనించినప్పుడు రాణాను
అమెరికా అప్పగించడం అన్నది ఓ రకంగా మోడీ దౌత్య విజయంగానే చూడాలి. అలాగే ఎన్ఐఎ చేసిన కృషి కూడా తక్కువేం కాదు. ఈ కారణంగానే రాణను అమెరికా అప్పగించడంతో భారత్‌కు తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీలో ఉన్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో తహవ్వుర్ రాణా కేసుకు సంబంధించి గతంలో ప్రధాని మోదీ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.
14 ఏళ్ల క్రితం చేసిన ఆ పోస్ట్‌లో రాణా కేసును ఉద్దేశిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ దౌత్య విధానాలను మోదీ తీవ్రంగా విమర్శించారు. 2011లో ఈ కేసుపై అమెరికా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ముంబయి దాడుల్లో రాణా ప్రత్యక్ష పాత్ర లేదని తేల్చింది. అయితే, ఆ ఘటనకు కారణమైన ఉగ్ర సంస్థకు అండగా నిలిచాడన్న అభియోగాలపై అతడిని దోషిగా తేల్చింది. ఈ తీర్పుపై 2011 జూన్ 10న ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా స్పందించారు. ముంబయి దాడుల ఘటనలో తహవ్వుర్ రాణాను అమాయకుడని యూఎస్ ప్రకటించడం.. భారత సార్వభౌమత్వాన్ని అవమానించడమే. మన దేశ విదేశాంగ విధానానికి ఇది భారీ ఎదురుదెబ్బ అని మోదీ ఆనాటి పోస్ట్‌లో రాసుకొచ్చారు. అప్పుడాయన గుజరాత్ సిఎంగా ఉన్నారు. ప్రస్తుతం రాణా అప్పగింత నేపథ్యంలో ఈ పోస్ట్‌ను నెటిజన్లు షేర్ చేస్తూ.. ప్రధాని దౌత్య విధానాలను కొనియాడుతున్నారు. తహవ్వుర్ రాణాను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించిందని ప్రశంసిస్తున్నారు. ఇకపోతే రాణా అప్పగింతపై అమెరికా స్పందించింది. ఉగ్రదాడుల బాధ్యులకు తగిన శిక్ష పడేలా భారత్ చేస్తున్న ప్రతి పనికి సుదీర్ఘకాలంగా అమెరికా మద్దతు అందిస్తూ వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారిన ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఆ నిబద్ధతను చాటిచెబుతూ తహవ్వుర్ రాణాను అప్పగించాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టమ్మీ బ్రూస్ వెల్లడించారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నుంచి తహవ్వుర్ రాణాను అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రత్యేక విమానంలో గురువారం దిల్లీకి తీసుకొచ్చారు. అనంతరం పటియాల హౌస్ కోర్టులో హాజరుపర్చారు. దీనిపై కోర్టు విచారణ జరిపి రాణాను 18 రోజుల ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది. ఇప్పుడు కస్టడీలో రాణాను ప్రశ్నించడం ద్వారా వివరాలు రాబట్టనున్నారు. ప్రధాని మోదీ ఫిబ్రవరిలో అమెరికా వెళ్లినప్పుడే రాణా అప్పగింతకు మార్గం సుగమమైంది. 14న మోదీతో జరిగిన సమావేశానంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారత్, అమెరికాల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం ఉండటంతో రాణాను అగ్రరాజ్యం కస్టడీలో ఉంచింది. అతడి అప్పగింతపై అన్ని కోర్టుల్లో ఎన్ఐఏ విజయం సాధించడంతో తరలింపు సాకారమైంది. రాణాను భారత్‌కు అప్పగించాలని 2023 మే 16వ తేదీన సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కాలిఫోర్నియా జిల్లా కోర్టు ఆదేశాలిచ్చింది. దానిని నైన్త్ సర్క్యూట్ కోర్టులో పలు లిటిగేషన్లద్వారా అతడు సవాలు చేశాడు. వాటన్నింటినీ కోర్టు తిరస్కరించింది. అనంతరం రిట్ ఆఫ్ సర్టియోరరితోపాటు హెబియస్ పిటిషన్లను,
అత్యవసర అప్పీళ్లను యూఎస్ సుప్రీంకోర్టులో రాణా దాఖలు చేశాడు. వాటిని సుప్రీంకోర్టు
ఇటీవల తిరస్కరించడంతో అతడి అప్పగింతకు మార్గం సుగమమైంది. రెండు దేశాల మధ్య ఒప్పందం కారణంగా భారత్ సరెండర్ వారెంట్‌ను పొందడంతో రాణాను తరలించడం ప్రారంభమైంది. చివరకు అతడిని భారత్‌కు తీసుకొచ్చి భారత్ భారీ విజయం సాధించింది. తహవ్వుర్ రాణాను దేశానికి తీసుకు రావడాన్ని అతి పెద్ద దౌత్య విజయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇది మోదీ ప్రభుత్వ దౌత్య నైపుణ్యాన్ని, న్యాయంపై నిబద్ధతను తెలియజేస్తుందని షా పేర్కొన్నారు.

## కుట్రదారులను పట్టుకోవాల్సిందే !

2008 ముంబయి దాడుల కుట్రల వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాల్సి ఉంది. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేయం ఉన్నట్లు భారత్ గట్టి ఆధారాలు సేకరించినా పాక్ తోసిపుచ్చింది. అయితే ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో భారత్ విజయం సాధించింది. కసబ్ తదితరులను ఉరితీసాక కూడా పాక్ ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచ వేదికలపై భారత్ ఎండగడుతూనే ఉంది. ఇదే క్రమంలో పాక్‌కు కూడా గట్టిగా బుద్ధి చెప్పేలా చర్యలు తీసుకునేందుకు వెనకాడడం లేదు. గతంలో పాలకులు పాక్ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించారు. ఎన్నిమార్లు అవకాశాలు వచ్చినా వదిలేశారు. అవే ఇప్పుడు మనకు శాపంగా మారాయి. పాక్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ విముక్తి తదితర సందర్భాల్లో పాక్‌ను తుదముట్టించివుంటే ఇవాళ ఈ దుర్గతి పట్టేది కాదు. తాజాగా ఇప్పుడు తహవ్వుర్ రాణాను రప్పించడంలో భారత్ కృషి మరువలేనిది. ఇదే సందర్భంలో రాణా నుంచి వివరాలు సేకరిస్తే..ముంబై దాడుల వెనక ఉన్న పెద్ద తలకాయల పేర్లు బయటపడగలవు. అయితే రాణా అంత సులువుగా బయటపడతాడని అనుకోవడానికి లేదు. ఇకపోతే భారత్ పట్ల నరనరాన వ్యతిరేకతను నింపుకున్న రాణా ముంబై దాడుల కోసం ఎంతగా తెగించాడన్నది ప్రపంచ దేశాలతో పాటు పాక్‌కు కూడా అర్థం అయివుంటుంది. ముంబై దాడుల వెనక ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు స్కూల్ ఫ్రెండ్స్ మాస్టర్ మైండ్స్‌గా వ్యవహరించారు. 166 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకొన్నారు. అమెరికా చట్టాల్లోని లొసుగుల్ని వాడుకొని భారత్‌కు దొరక్కుండా తప్పించుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. చివరికి ఒకరిని జాతీయ దర్యాప్తు సంస్థ భారత్‌కు తీసుకొచ్చింది. మరొకరు అమెరికా జైల్లోనే ఇప్పటికీ ఉన్నాడు. వారిద్దరే తహవ్వుర్ రాణా, డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ. వీరిద్దరి వయస్సు 64 ఏళ్లు. వీరిని గుర్తించి ఇరికించడం లో ఎన్ఐఎ తీవ్రంగా కృషి చేసింది. వీరిద్దరూ పాక్‌లోని హసన్‌అబ్దుల్‌లోని సైనిక అకాడమీ అయిన క్యాడెట్ కాలేజ్ (సీసీహెచ్)లో చదువుకున్నప్పటి నుంచి మిత్రులు కావడం, తరవాత ఉగ్రవాదులు గా మారడం గమనించాలి. ఇక్కడ బోర్డింగ్ స్కూల్, కాలేజ్ నిర్వహిస్తున్నందున వీరిద్దరూ ఇక్కడ చేరారు. తరవాత మిత్రులుగా మారారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటాయి. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వీటిలోకి ఎంపిక చేస్తారు. డేవిడ్ హెడ్లీ పాకిస్థానీ దౌత్యవేత్త, బ్రాడ్‌కాస్టర్ అయిన దావూద్ సయ్యద్ గిలానీ, ఓ అమెరికా జాతీయురాలికి పుట్టాడు. ఆ తర్వాత గిలానీ కుటుంబం పాక్‌కు వలస వెళ్లింది. అక్కడే హెడ్లీ సీసీహెచ్‌లో చేరాడు. ఇక తహవ్వుర్ రాణా 1961లో ఓ హైస్కూల్ ప్రిన్సిపల్ కుటుంబంలో జన్మించాడు. ఇతడూ సీసీహెచ్‌లోనే చేరాడు. అక్కడే తొలిసారి హెడ్లీ-రాణా మిత్రులుగా మారారు. అక్కడి నుంచే వారి ఉగ్రరచనలకు బీజం పడిందని చెప్పాలి. ఆ తర్వాత కాలంలో హెడ్లీ తల్లితో కలిసి అమెరికా లోని ఫిలడెల్ఫియాకు వెళ్లిపోయాడు. అక్కడ అతడు మాదక ద్రవ్యాల వ్యాపారం, కీలక సమాచారాన్ని ఏజెన్సీలకు విక్రయించేవాడు. పాక్‌లో లష్కరే, సైన్యానికి, ఇటు- అమెరికాలోని సీఐఏకు ఇన్ఫర్మేషన్ చేరవేసేవాడు. మరోవైపు రాణా పాక్ ఆర్మీ మెడికల్ కోర్‌లో కెప్టెన్ హోదాలో పని చేశాడు. 1997లో ఆర్మీని వదిలేసి.. భార్యతో కలిసి కెనడాకు వలసవెళ్లి 2001 నాటికి పౌరసత్వం సంపాదించాడు. టొరెంటోలో 'ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్' పేరిట ఓ సంస్థను స్థాపించాడు. ఆ తర్వాత దాని కార్యాలయాలను చికాగో, న్యూయార్క్‌ల్లోను తెరిచాడు. ఈ కంపెనీ ముసుగులోనే అతడు ముంబయి దాడులకు కుట్రను అమలు చేశాడని బహిర్గతం అయ్యింది. 2006 నుంచి ముంబయి దాడులకు కుట్ర రచన మొదలైంది. ఇవన్నీ కూడా ఎన్ఐఎ సేకరించగలిగింది. అదే ఏడాది హెడ్లీ తొలిసారి ముంబయిని సందర్శించాడు. అప్పుడు మెస్సర్స్ ఇమిగ్రేషన్ లా సెంటర్ పేరిట ఓ కార్యాలయం ఏర్పాటుకు ఆర్‌బీఐకు పత్రాలు సమర్పించాడు. వీటిపై
రేమాండ్ జోసఫ్ శాండర్స్ అనే వ్యక్తి సంతకాలున్నాయి. ఇది రాణాకు చెందిన ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్‌కు అనుబంధంగా పనిచేసింది. ఇందుకోసం టార్డియో ఏసీ మార్కెట్‌లో ఆఫీస్ స్పేస్ తీసుకొన్నాడు. భారత్ వచ్చినప్పుడు దానిని స్థావరంగా వాడుకొన్నాడు. మొత్తం ముంబయిలో ఎనిమిది సార్లు పర్యటించి రెక్కీలు నిర్వహించాడని ఎన్ఐఎ పసిగట్టింది. దాడులకు రెండు వారాల ముందు రాణా స్వయంగా భారత్‌కు వచ్చాడు. అతడు ఫైవ్‌స్టార్ హోటల్ పొవాయ్‌లో దాదాపు 10 రోజుల పాటు తిష్ఠ వేసి కుట్రలు పన్నాడు. డేవిడ్ హెడ్లీకి అవసరమైన వీసాను రాణానే ఇప్పించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడించింది. ఇందుకోసం అతడి పేరు, తండ్రి వివరాలను తప్పుగా చూపించారు. ముంబయిలో తన ఎనిమిది రెక్కీల సందర్భంగా హెడ్లీ నిరంతరం రాణాతో టచ్‌లో ఉన్నాడు. ఇందుకోసం 231 ఫోన్‌కాల్స్ చేశాడని ఎన్ఐఎ గుర్తించింది. అతడు చేసిన సాయానికి ప్రతిగా..పాక్ ఐఎస్ఐ అధికారులతో మాట్లాడి ఓ డీల్ కుదిర్చాడు. రాణా పాకిస్థాన్‌ను సందర్శించడానికి వీలుగా అతడికి మేజర్ ఇక్బాల్‌ను పరిచయం చేశాడు. దీంతో ఆ మేజర్ రాణాతో మాట్లాడినట్లు తేలింది. భారత్‌లో ఉన్నప్పుడు నేరుగా పాక్‌కు కాల్స్ చేయొద్దని హెడ్లీకి స్పష్టమైన ఆదేశాలున్నాయి. ముంబయి దాడుల తర్వాత కూడా హెడ్లీ-రాణా టచ్‌లో ఉన్నారు. ఇక విజయ వంతంగా ముంబయిలో మారణహోమం సృష్టించినందుకు ఉగ్రవాది లష్కరే సాజిద్‌ను రాణా అభినందించాడు. ఈ దాడిలో మరణించిన ఉగ్రవాదులకు పాక్ అత్యున్నత పురస్కారం నిషాన్ ఈ హైదర్ ఇవ్వాలని హెడ్లీ వద్ద రాణా వ్యాఖ్యానించాడు. భారతీయులకు అలా జరగాల్సిందేనని కూడా వ్యాఖ్యానించాడు. 2009 అక్టోబర్ 3న చికాగో అంతర్జాతీయ విమానాశ్రయంలో హెడ్లీని ఎఫ్‌బీఐ అరెస్టు చేయడంతో ఇద్దరి స్నేహం ముగిసింది. అతడు సీఐఏకు పని చేస్తున్నా.. తరచూ పాక్‌కు వెళ్లి రావడంపై అమెరికా నిఘా సంస్థ కన్నేసింది. డెన్మార్క్‌లోని కోపన్‌హెగన్‌లో ఉగ్రదాడికి కుట్ర పన్నుతున్నట్లు అతడిపై అనుమానాలు ఉన్నాయి. అప్పటికే హెడ్లీని తమకు అప్పగించాలని భారత్ అమెరికాను కోరుతోంది.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

%ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిలోద్ధరణ కు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని పాంపల్లి రోడ్డు వైపు ఉన్న ఇండియన్ గ్లోబల్ హైస్కూల్లో ప్రిన్సిపాల్ వై దస్తగిరి భాషా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం తో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి మహాత్మ జ్యోతిరావు పూలే కి జై భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అపుస్మ అధ్యక్షులు టి అమీర్ భాష మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతీయ తొలి సామాజిక సంస్కర్త, ఉద్యమాల మార్గదర్శి, మహిళ విద్య మార్గదర్శి రచయిత, గొప్ప సంఘసంస్కర్త మహిళ సాధికారతకు స్ఫూర్తిదాత సమాజ హితం కోసం తన జీవితాన్ని మరియు తన సంపదను అంకితం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే భారతీయ ఆదర్శ మూర్తి.

## సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ

ఉదయం న్యూస్ వనపర్తి.




అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు బలహీన వర్గాల కోసమే కాకుండా, మహిళా హక్కుల కోసం కృషిచేసిన గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. శుక్రవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ .. మహాత్మా జ్యోతి రావు పూలే మహారాష్ట్రలో పేద కుటుంబంలో జన్మించి అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేశారని, ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలనీ తలచి మహిళలకు సైతం విద్య ఉండాలనీ మొదటి సారిగా వారి హక్కులకై పోరాడిన గొప్ప ఉద్యమ కారుడు, సామాజిక తత్వవేత్త మరియు సంఘ సేవకుడు మహాత్మా జ్యోతి రావు పూలే అనీ అన్నారు మరియు ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచాయాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి ఏ.ఓ శ్రీమతి. సునందన, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, డిసిఆర్బి సిఐ, రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, మరియు ఎసైలు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాతృత్వ సురక్ష దినోత్సవం:

ఉదయం న్యూస్ శిరివెళ్ల



శిరివెళ్ళ :- శుక్రవారం నాడు స్థానిక అంగన్వాడి కేంద్రం నందు డాక్టర్ ముకేశ్ మరియు సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి డాక్టర్ ముకేశ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీన భారతదేశంలో మాతృత సురక్ష దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. అమ్మతనం మహిళలందరికీ వరం అనిసురక్షిత మాతృత్వం పొందటం చాలా అవసరమని తెలిపారు. బిడ్డతో పాటు తల్లి ఆరోగ్యం బాగుండాలంటే గర్భము, ప్రసవము,ప్రసవానంతర సేవల గురించి తల్లులందురూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. దశాబ్ద కాలంలో ప్రసూతి మరణాల రేటు తగ్గింపులో పురోగతి ఉన్నప్పటికీ పేదరికము నిరక్షరాస్యత ఉన్న ప్రాంతాల్లో అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నా మన్నారు. తీవ్రమైన రక్తస్రావము, ఇన్ఫెక్షన్లు, గర్భధారణ సమయంలో అధిక రక్తపోటు, మరియు డెలివరీ సమయంలో ఎదురయ్యే సమస్యలు ప్రసూతి మరణాలకు ముఖ్య కారణమన్నారురెగ్యులర్ చెకప్ తోనే సురక్షితమైన ప్రసవం సాధ్యమవుతుందన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్య సంరక్షణకు ఈ రెగ్యులర్ చెకప్ లు ఉపయోగ పడతాయన్నారు. ఏదైనా ప్రమాదం ఉంటే ఈ చెకప్ తో ముందుగానే పసిగట్టవచ్చు అని తెలిపారు. పోషకాహార లోపం ప్రభావము తల్లి బిడ్డల ఆరోగ్యం పై చూపుతుందని ప్రోటీన్ విటమిన్లతో కూడిన సమతుల ఆహారం పిండం అభివృద్ధికి తోడ్పడు తుందన్నారు. తదనంతరము సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కస్తూర్బాగాంధీ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరము ఏప్రిల్ 11న నిర్వహిస్తామని తెలిపారు. భారత ప్రభుత్వముమదర్ అండ్ చైల్డ్ ట్రాకింగ్ సిస్టం, గర్భిణీ స్త్రీల సంరక్షణ కొరకు నిర్వహిస్తున్నదని జననీ సుఖీభవ యోజన, ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభయాన్, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహన సేవలు వంటి కార్యక్రమాలను తల్లి బిడ్డ ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి అమలుపరుస్తుందన్నారు. గర్భము ధరించిన వెంటనే ఆరోగ్య కార్యకర్తల దగ్గర రిజిస్టర్ చేయించుకోవాలని ఐరన్ పోలిక్ ఆసిడ్, క్యాల్షియం మాత్రలు,టిటి ఇంజక్షన్లు ఖచ్చితంగా తీసుకోవాలని తెలిపారు. మాతా శిశు మరణాలు అరికట్టడమే ఈ కార్యక్రమం లక్ష్యం అని తెలిపారు స్టాఫ్ నర్స్ పునీత ప్రసూతి సేవలు ఆరోగ్య కేంద్రంలో 24 గంటలుఅందు బాటులో ఉంటాయని నైపుణ్యము కలిగిన సిబ్బంది డెలివరీలు నిర్వహిస్తారని మరియు ఇన్ఫెక్షన్ ప్రివెంటివ్ ప్రోటోకాల్స్ నిర్వహిస్తామని తెలిపారు ఈ అవకాశాన్ని అందరూ వినియోగించు కోవాలని కోరార్నుఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సరస్వతి సూపర్వైజర్ సుభాషిని ఐసిడిఎస్ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు మరియు బాలింతలు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీని ఏర్పాటు

ఉదయం న్యూస్ శిరివెళ్ల




సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో అఖిలభారత రజక సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం నాడు గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో కోటపాడు రజక సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటపాడు గ్రామంలో గ్రామ కమిటీకి సంబంధించి అధ్యక్షుడినీ, ఉపాధ్యక్షుడు నీ ఎన్నుకోవడం జరిగిందని వారురజకుల సమస్యలపై పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు అమడాల రమణ, నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకటాద్రి, నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు కోటపాడు లింగమ్మ, ఆళ్లగడ్డ మండల అధ్యక్షుడు ఆది నరసింహుడు తదితర రజకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎలక్షన్లలో రజకులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని రజకులకు వెంటనే ధోబి గాట్లు ఏర్పాటు చేయాలని , ఎస్సీ జాబితాలో చేర్చాలనిఈ సందర్భంగా వారు తెలిపారు.

# పేదలకు మూడు రంగుల కార్డులు:

### ఆపై వర్గాలకు ఆకుపచ్చ కార్డులు

### త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీ

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కేంద్రం ఇచ్చేది దొడ్డు బియ్యమేమేం సన్న బియ్యం ఇస్తున్నాం మంత్రి ఉత్తమ్

దారిద్ర్య రేఖకు దిగువన ఉండే వర్గాల బీపీఎల్, కు మూడు రంగుల కార్డులు, ఎగువన ఉండేవారి ఏపీఎల్, కి ఆకుపచ్చ రంగు రేషన్ కార్డులు ఇస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

కార్డుల ముద్రణ కోసం టెండర్లు పిలిచామని, త్వరలోనే కొత్త కార్డులు ఇస్తామని తెలిపారు. రాష్ట్ర జనాభాలో 84 శాతం మందికి సన్న బియ్యం ఇవ్వడం దేశ చరిత్రలోనే గొప్ప కార్యక్రమమని అన్నారు. చేశారు. కేంద్రం మనిషికి 5 కిలోల దొడ్డు బియ్యం ఇస్తుండగా.. తాము 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో దొడ్డు బియ్యం ఇవ్వడానికి రూ.10,600 కోట్లు ఖర్చుకాగా, 3.10 కోట్ల మందికి సన్న బియ్యం కోసం రూ.13 వేల కోట్లను వెచ్చించనున్నామని ప్రకటించారు. గురువారం జల సౌధ నుంచి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల ఛైర్మన్లతో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మార్కెట్లో రూ.40కి కిలో సన్న బియ్యం కొనుగోలు చేసి, పేదలకు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. గతంలో ఇచ్చిన బియ్యం 80–90 శాతం దాకా పక్కదారి పట్టిందని.. ప్రస్తుతం ఇస్తున్న బియ్యం వంద శాతం సద్వినియోగం అవుతుందని చెప్పారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఇక ఏ రాష్ట్రంలో పండనంత వరి ప్రస్తుతం రాష్ట్రంలో పండుతోందని. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో, ఉమ్మడి ఏపీలో కూడా ఈ స్థాయిలో ఉత్పత్తి రాలేదని ఉత్తమ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో వడ్ల సేకరణ కోసం 8,209 కేంద్రాలు పెట్టాలని నిర్ణయం తీసుకున్నామని, ఇప్పటిదాకా 2,573 కేంద్రాలు తెరిచామని వెల్లడించారు. ధాన్యంలో తేమ 17 శాతం పైన ఉంటే కొనుగోలు చేయబోమని చెప్పారు. రాష్ట్రంలో ఈ ఏడాది సన్నబియ్యం పంపిణీ కోసం 30 లక్షల టన్నుల ధాన్యం సిద్ధంగా ఉంచామని ఉత్తమ్ ప్రకటించారు. తెలంగాణ ఏర్పడే నాటికి 90 లక్షల మందికి తెల్లకార్డులు ఉండగా పదేళ్లలో కొన్ని రద్దు కాగా, కొత్తగా ఇచ్చింది 49 వేల కార్డులేనని చెప్పారు. ప్రస్తుతం 2.81 కోట్ల మందికి సన్నం బియ్యం అందుతుండగా, కొత్తగా రేషన్‌కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తయితే ఆ సంఖ్య 3.10 కోట్ల మందికి చేరే అవకాశం ఉందన్నారు. ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వనందున హైదరాబాద్‌లో సన్న బియ్యం ఇవ్వడం లేదని, ఎన్నికలు పూర్తి కాగానే ఇస్తామని తెలిపారు.

పూర్వ వైభవం తెస్తా: ఉత్తమ్

వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వాలంతరి,కి పూర్వ వైభవం తీసుకువస్తానని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్‌లోని వాలంతరిని ఆయన సందర్శించారు. ఈ నెల 14న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా 199 మంది జూనియర్ టెక్నికల్ అధికారులు జేటీవో, 224 మంది అసిస్టెంట్ ఇంజనీర్ల ఏఈ,కు నియామక పత్రాలు అందించే కార్యక్రమం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి ఉత్తమ్ ఏర్పాట్లను పరిశీలించారు.

## ఒంటిమిట్ట లో టీటీడీ పారిశుధ్య శాఖ సేవలు బేష్...

### దాదాపు 3500 మంది సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులు

### ఎప్పటికప్పుడు కళ్యాణ వేదిక ఆలయం మాడవీధులు పరిశుభ్రంగా ఉంచడానికి కార్యాచరణ.

ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా/ ఒంటిమిట్ట




ఆంధ్ర అయోధ్య, ఏకశిలా నగరం అయినా ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది ఈ నేపద్యంలో "క్లీన్లి నెస్ ఇస్ నెక్స్ట్ టు గాడ్లి నెస్ "అంటే పరిశుభ్రత దైవత్వం తర్వాత స్థానంలో ఉంటుందని అర్థం. ఈ వాక్యాన్ని జాతి పిత మహాత్మా గాంధీ అన్నారు. ఈ వాక్యాన్ని నిజం చేస్తూ టిటిడి పారిశుద్ధ్య శాఖ వారు టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు, టీటీడీ ఈవో జె శ్యామలరావు, టిటిడి అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు టీటీడీ జేఈవో వి వీరబ్రహ్మం కార్యాచరణలో టిటిడి హెల్త్ ఆఫీసర్ బి సునీల్ కుమార్ హెల్త్ యూనిట్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలకు శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవానికి తమదైన శైలిలో ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు పారిశుద్ధ్య పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య శాఖ వారు తమ సేవలను అందిస్తున్నారు. పురవీధులను, వాహనాలు ఊరేగే మాడవీధులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడానికి అహర్నిశలు పాటుపడ్డారు. ఈ మహాక్రతువులో దాదాపుగా 3500 మంది పారిశుద్ధ్య కార్మికులు తమ సేవలను అందిస్తున్నారు. ముఖ్యంగా దాదాపుగా 60 వేల మంది భక్తులు వేచి ఉండడానికి ఏర్పాటుచేసిన 147 గ్యాలరీలలో, 11 ప్రాంతాలలో ఏర్పాటుచేసిన షెడ్లలో అన్న ప్రసాదాలను వాటర్ బాటిళ్ల ను అందిస్తారు. ఆ అన్నప్రసాదాలు స్వీకరించిన తర్వాత వచ్చే చెత్తను అలాగే కాళీ వాటర్ బాటిళ్లను ఎప్పటికప్పుడు ఏరి వేయడానికి పారిశుధ్య కార్మికులు ఎల్లవేళలా నిమగ్నమై ఉంటారు.. అధిక సంఖ్యలో భక్తులు గుమ్మి గూడె చోట ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్లను జల్లి, ఫినాయిల్ ను పిచికారి చేసి అంటూ వ్యాధులు ప్రబలకుండా ముఖ్యపాత్ర పోషించారు. పారిశుధ్యనికే అధిక ప్రాధాన్యతను ఇచ్చి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూసుకున్నారు. గతంలో కంటే ఈసారి పారిశుధ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయని భక్తులందరూ టిటిడి పారిశుద్ధ శాఖ సేవలు బేష్ బేష్ అంటున్నారు.

## మహాత్ములకు నివాళులు అర్పించడమంటే వారి జయంతి.. వర్ధంతి

### ఘనంగా నిర్వహించుకోవడమే కాదు వారి ఆశయాలను ఆకాంక్షలను నెరవేర్చడమనే విషయాన్ని కాంగ్రెస్ పాలకులు గుర్తుంచుకోవాలి

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు




మహాత్మా జ్యోతిరావు పూలె జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూలే సేవలను కొనియాడారు. ముఖ్యాంశాలు:

అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్ బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం...మహాత్మా జ్యోతిరావు పూలె. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా క్రుషి చేసిన మహనీయుడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ను అభిమానించే జ్యోతిరావు పూలె కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారు. ఆరోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారు.

స్వాతంత్ర్యానికి పూర్వమే పూలే మహానుభావుడు అక్షర వెలుగులు నింపితే కానీ మన తెలంగాణలో అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పాలనలో విద్యా రంగాన్ని పూర్తిగా వెనక్కు నెట్టేశారు. తెలంగాణలో నూటికి 34 మంది ఇంకా చదువుకు నోచుకోని వాళ్లున్నారు. ఇగ మహిళల సంగతి చెప్పనక్కర్లేదు. నూటికి 40 మందికిపైగా చదువుకు దూరంగా ఉన్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

దళిత, బడుగు బలహీనర్గాల పేదలకు విద్య, వైద్యం అందకుండా పోయే పరిస్థితి దాపురించింది. ఏళ్ల తరబడి ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించక.పోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమైతున్నారు. పాలకుల నిర్లక్ష్యం మూలంగా వేలాది కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో అటు విద్యార్థులు చదువుకు దూరమయ్యారు. ప్రైవేటు కాలేజీలు మూసివేసుకునే దౌర్భాగ్య స్థితి ఏర్పడినా పట్టించుకోని దౌర్భాగ్య పాలన కొనసాగుతోంది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే చదువుకునే ప్రతి విద్యార్థికి 5 లక్షల రూపాయల భరోసా కార్డు ఇస్తామని, ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ వాటిని గాలికొదిలేసింది. 6 గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను నట్టేట ముంచింది.

మహాత్ములకు నివాళులు అర్పించడమంటే వారి జయంతి, వర్ధంతిలను ఘనంగా నిర్వహించుకోవడం కాదు. వారి ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చడమే విషయాన్ని కాంగ్రెస్ పాలకులు గుర్తుంచుకోవాలి. దళిత, బహుజన, అగ్రవర్ణ పేదల జీవితాల్లో అక్షర వెలుగులు నింపేందుకు, వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నీ చెల్లించి విద్యార్థుల ఉన్నత చదువులకు ధోకా లేకుండా చర్యలు తీసుకోవాలి. అట్లాగే వంద శాతం అక్షరాస్యత దిశగా క్రుషి చేయాలి. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా.

## అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లిస్తామని

రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు.. పొన్నం ప్రభాకర్.. దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



శుక్రవారం జిల్లాలోని చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ గ్రామంలోని పంట పొలాలను రాష్ట్ర మంత్రుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. రైతులు వారికి జరిగిన పంట నష్టం వివరాలను మంత్రులకు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి. తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాలతో పంట నష్టపోవడం దురదృష్టకరమని గత మూడు రోజులుగా కురిసిన అకాల వర్షం, రాళ్ల వాన మూలంగా రైతన్న తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు కేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ లు పంట నష్ట వివరాలను పరిశీలించి వివరాలను వెంటనే అందజేయాల్సిందిగా ఆదేశించామన్నారు. సిద్దిపేట జిల్లాలో ఎక్కువనష్టం జరిగిందని తర్వాత సిరిసిల్లలో జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా 24 వేల ఎకరాల్లో నష్టం జరిగిందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. పంటనష్ట పోయిన ప్రతిరైతు ను ఆడుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి మాట్లాడుతూ జిల్లాలో 9300 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందని వాటిలో 6400 ఎకరాల్లో వరి, 1200 ఎకరాల్లో మామిడి, 1600 ఎకరాల్లో కూరగాయల పంట నష్టం జరిగిందని వ్యవసాయ, ఉద్యానవన అధికారులతో నష్టాన్ని అంచనా వేస్తున్నామని నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి పూర్తి నివేదిక ఇస్తామని తెలిపారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# నేతన్నలు.. రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**

34 కోట్లతో నేతన్న లకు లక్ష రూపాయల రుణమాఫీ పూర్తినేతన్న జీవనోపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా 900 కోట్ల ఆర్డర్లు అందించాం.అపెరల్ పార్క్ లో మరో పరిశ్రమ యూనిట్ ను ప్రారంభించిన మంత్రులు



నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో 7.6 ఎకరాల విస్తీర్ణంలో 62 కోట్లతో లక్షా 73 వేల చదరపు అడుగుల పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ టెక్స్ పోర్ట్, యూనిట్ ను శుక్రవారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ శిలా ఫలకాన్నీ ఆవిష్కరించారు. యూనిట్ లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం యూనిట్ లోని ఉద్యోగుల తో ముచ్చటించారు.
మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.
నేతన్నల జీవనోపాధి కల్పించే విధంగా సిరిసిల్ల గడ్డ మీద వర్కర్ టూ ఓనర్, అపెరల్ పార్క్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.
రైతన్నలు, నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, వీరిని దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పిస్తూ రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.
20 వేల 600 కోట్ల రూపాయల రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, నేతన్న లకు కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా 34 కోట్ల రూపాయలతో లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేశామని మంత్రి తెలిపారు. నేతన్న లకు పెండింగ్ లో ఉన్న 914 కోట్ల బకాయిలు విడుదల చేయడం జరిగిందని అన్నారు.
ఒకే రోజు వివిధ పథకాల క్రింద 290 కోట్ల నిధులు జమ చేసామని, చేనేత భరోసా, చేనేత బీమా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని శాఖలలో అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల ద్వారానే కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే కార్మికులకు 900 కోట్ల రూపాయల ఆర్డర్స్ ప్రభుత్వం అందించిందని అన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే వర్కర్ టు ఓనర్ కార్యక్రమం పునరుద్ధరిస్తామని అన్నారు.
చేనేత రంగానికి చెందిన పరిశ్రమలను సిరిసిల్ల , వరంగల్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న చేనేత కార్మికులు తిరిగి వచ్చేలా మౌలిక వసతుల కల్పన కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏ పని చేసినా తెలంగాణ ప్రజల కష్ట ఫలితం మాత్రమేనని అన్నారు. కేంద్రాన్ని పోషించే రాష్ట్రాలలో తెలంగాణ మందు వరుసలో ఉంటుందని అన్నారు.
పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.
గత కాంగ్రెస్ హయాంలో నేతన్నలు కాపాడేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నేతన్న లకు అంత్యోదయ కార్డులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.
టెక్స్ పోర్ట్ సంస్థ ప్రతినిధులతో చర్చించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించి నేడు ఈ పరిశ్రమను ప్రారంభించామని అన్నారు. సిరిసిల్ల నేతన్న లకు దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.
వేములవాడ దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. శాతవాహన విశ్వ విద్యాలయాన్ని తమ ప్రభుత్వం స్థాపించిందని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాలలను మళ్లీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.
ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నీటి పారుదల సౌకర్యం, రహదారుల సౌకర్యం, విద్యా, వైద్య సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని, అన్ని రంగాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచుతామని అన్నారు. స్థానికులకు వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి పరిశ్రమకు భవిష్యత్తులో ఎటువంటి అవసరమున్న ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని అన్నారు.
బీసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. బెంగళూరు నగరానికి చెందిన టెక్స్ పోర్ట్ సంస్థ అప్పెరల్ పార్క్ లో 62 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, భవిష్యత్తులో పరిశ్రమ విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, టెక్స్ పోర్ట్ సంస్థ ఇక్కడ మరింత విస్తరించాలని, స్థానికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు.
రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో అవసరమైన బట్టలను చ%

## గంగాభవానికి డాక్టరేట్ ప్రధానం

**ఉదయం న్యూస్ తిరుపతి జిల్లా ప్రతినిధి**



శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని శ్రీమతి ఎస్ గంగాభవానికి డాక్టరేట్ ప్రధానం చేస్తున్నట్లు ఎగ్జామినేషన్ డీన్ ప్రొఫెసర్ జీవనజ్యోతి ఒక ప్రకటనలో తెలియజేశారు. గంగ భవాని గారు గ్రామర్ ఇన్ సి.బి.ఎస్.ఈ ఇంగ్లీష్ కారిక్యులం అట్ సెకండరీ లెవెల్ యాన్ అనలిటికల్ స్టడీ అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని ప్రొఫెసర్ హరి పద్మ రాణి గారి పర్యవేక్షణలో సమర్పించారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

**ఎరిగేరి హై స్కూల్ స్కాట్ విద్యార్థులు**

**కౌతాళం ఉదయం న్యూస్**




మండల పరిధిలోనే ఏరిగేరి హై స్కూల్ స్కౌట్ విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు,పిడి రాము ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల నుండి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వరకు స్కౌట్ విద్యార్థులు ర్యాలీగా వచ్చి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడి, సామాజిక అసమానతలను తొలగించిన,గొప్ప భారతీయ ఆలోచనపరుడు,రచయిత, తత్వవేత్త,సామాజిక కార్యకర్త, కుల వ్యతిరేక సంఘసంస్కర్త, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ,వారికి మా ఘన నివాళులు అర్పిస్తున్నాము,దేవుడు ఒక్కడే,ఆయనే అందర్నీ సృష్టించాడు.స్త్రీ అయినా పురుషుడైనా అందరూ స్వేచ్ఛగా పుట్టారు.అన్ని హక్కుల్ని అందరూ సమానంగా అనుభవించాలినీ పోరాడిన గొప్ప మహనీయుడు జ్యోతిరావు పూలే ఆయనకి ఇవి నా ఘన నివాళిలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ విద్యార్థినీ, విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు రమేష్ నాయుడు,ఫిజికల్ డైరెక్టర్ ఉపాధ్యాయుడు రాము పాల్గొన్నారు.

## వై.ఎస్.భారతి పై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు- ఇంచార్జి దద్దాల

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**



వైయస్ఆర్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతిని ఉద్దేశించి ఐ-టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సమంజసం కాదని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు.కనిగిరి స్థానిక పార్టీ కార్యాలయంలో ఇంచార్జి దద్దాల నారాయణ మాట్లాడుతూ కావాలనే కొందరు వ్యక్తులు ఇలాంటి వ్యాఖ్యలు చేసే విధంగా వెనుక ఉండి ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.వీడియో చిత్రీకరించిన పాయింట్ బ్లాక్ టీవీతో పాటుగా ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి, ఐ-టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ ఒక ప్రణాళిక ప్రకారమే ఇలాంటి దిగజారి వ్యాఖ్యలు చేశారని వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసే ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి తీవ్ర ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ హెచ్చరించారు.

# జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు పాటుపడాలి

**రాయచోటి, ఏప్రిల్ 11: (ఉదయం ప్రతినిధి)**



అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడలే స్ఫూర్తిగా పయనిద్దామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు.శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో... మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి కలెక్టర్, జేసి, డిఆర్ఓ, అధికారులు, వివిధ బిసి సంఘ నాయకులు ప్రతినిధులు పూలమాల, పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.కుల వివక్షత పై పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ప్రభుత్వపరంగా ఘనంగా నిర్వహించుకుంటున్నా మన్నారు. మహిళల అభ్యున్నతి కోసం స్త్రీ విద్యకు పాటుపడిన గొప్ప సంస్కర్త. స్వయంగా తన భార్యకు చదువు చెప్పించి, టీచర్ గా పని చేయించి బాలికల విద్యకు కృషి చేశారు. ఆ రోజుల్లో 1850-60 కాలంలోనే బాల్య వివాహాలను ఆయన వ్యతిరేకించారు. కానీ ఈ రోజుల్లో కూడా ఇంకా అక్కడక్కడా బాల్యవివాహాలు జరుగుతున్నాయి. ఆ మహనీయుని ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకొని బాల్యవివాహాల నిర్మూలనకు మనమందరం కృషి చేయాల్సిన బాధ్యత ఉంది. మనుషులందరూ సమానం... కుల పరంగా, మతపరంగా ఎటువంటి విభేదాలు ఉండకూడదని ఆ రోజుల్లోనే ఆయన తన ప్రవర్తన ద్వారా, కార్యక్రమాల ద్వారా సమాజంలో అసమానతల నిర్మూలనకు కృషి చేశారు. అట్టడుగు వర్గాలు దోపిడీకి గురి కావడం, దుసంప్రదాయాలు, కుల, మత వర్గ విభేదాలు, దురాచారాలు పోవాలంటే చదువు ఒక్కటే మార్గమని గుర్తించి పత్రిక స్థాపించడం, పాఠశాల ప్రారంభించడం, చదువు చెప్పడం ద్వారా అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేశారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మహిళా సాధికారత కొరకు ఆయన ఎనలేని కృషి చేశారు. తద్వారా మహాత్మ అనే బిరుదు పొందారు. రైతు ఎదుర్కొంటున్న దీనస్థితిని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి. ఆయన ఆశయాలను, విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి అట్టడుగు, వెనుకబడిన వర్గాల వారందరూ బాగా చదువుకొని, జీవితంలో మంచిగా ఎదిగి అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను, ఆదర్శాలను వివరించారు. అనంతరం బిసి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి నిమిత్తం 707 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున... మొత్తంగా రూ.14.14 కోట్ల రాయితీ మెగా చెక్కును కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి సురేష్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్. జయసింహ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కలెక్టర్ శ్రీధర్.

## ఢిల్లీకి చేరుకున్న కిరాతకుడు రాణా.?

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**




ముంబాయి ఉగ్రవాద దాడుల నిందితుడు తహవూరు రాణా ఢిల్లీ చేరుకున్నారు. అమెరికా నుంచి ప్రత్యేక విమానంలో రాణాను ఢిల్లీకి తీసు కొచ్చారు.నిఘా అధికారులు, దర్యాప్తు అధికారులతో కూడిన ప్రత్యేక బృందం తహవూర్ రాణాను ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తీసుకొచ్చారు. విమానం ఢిల్లీలోని పాలెం ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.
మరోవైపు తహవూర్ రాణా రాక నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ సహా పలు ప్రాంతాల్లో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, సాయుధ కమాండోలు మోహరించా రు. తహవూర్ రాణాను ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి బుల్లెట్ ప్రూఫ్ కాన్వాయ్‌లో జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ, ప్రధాన కార్యాల యానికి తీసుకెళ్లనున్నట్లు తెలిసింది. అక్కడ అధిక భద్రత మధ్య ఆయన్ని విచారించనున్నట్లు తెలుస్తోంది. అనంతరం రాణాను తీహార్ జైలుకు తరలించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.మరోవైపు ఈ కేసును వాదించేందుకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నరేందర్ మాన్‌ను నియమిస్తూ కేంద్ర హోం శాఖ ఎం హెచ్ ఏ, ఉత్తర్వులు జారీ చేసింది.

# జ్యోతిరావ్ పూలే గొప్ప సంఘసంస్కర్త - ఇంచార్జి దద్దాల

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**

అంటరానితనానికి, కుల వివక్షకు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా సమ సమాజ స్థాపనకు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త,మానవతావాది, బహుజన తత్వవేత్త,సామాజిక దార్శనికుడు జ్యోతిరావ్ పూలే అని కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కొనియాడారు.
జ్యోతిరావ్ పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద గల పూలే విగ్రహానికి వైసీపీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో పేద,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నతుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని,విద్యతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన గొప్ప వ్యక్తి పూలే అని పేర్కొన్నారు.మహిళా అభ్యున్నతికి,బాలిక విద్యా వ్యాప్తికి ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు.జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమని, ఆయన అడుగుజాడల్లో నడుద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, పులి శాంతి,తమ్మినేని సుజాత,గాలిబోయిన ధనుంజయ్, రాచపూడి మాణిక్యాలరావు, ఆవుల భాస్కర్ రెడ్డి,కటికల వెంకటరత్నం,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,యక్కంటి శ్రీనివాసులరెడ్డి,డాక్టర్ షేక్ నాయబ్ రసూల్,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,అయిమోల్ల నాగమణి,సిగ కృష్ణారావు,దాది రెడ్డి మాలకొండారెడ్డి, పోలక సిద్ధారెడ్డి,పల్నాటి భాస్కర్ రెడ్డి,ఏకుల సుబ్బారెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణ రెడ్డి, షేక్ జిలాని,దాసరి మురళి,దేవకీ రాజీవ్, యర్రబల్లి దేవరాజ్, కస్థాల బాలాజీ,గోడి నారాయణరెడ్డి,బత్తుల మాలి,ముల్లంగి శ్రీహరి రెడ్డి, సంగటి మహేంద్ర రెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి,షేక్ రహీం,అబ్రహం లింకన్,షేక్ రహిమాన్,షేక్ సందాని షేక్ కరీముల్లా,షేక్ మదార్ వలి, షేక్ నాగూర్ వలి,ఖాదర్ జిలాని,షేక్ ఖాసీంవలి,గోబ్బిళ్ల శ్రీనివాస్ యాదవ్,ఎరువా వెంకటేశ్వర రెడ్డి,పాపబత్తిన నాగేశ్వరావు, ఆంద్రా వెంకటరావు, దరుకుమల్లి కోటిరెడ్డి, హనుమాన్ రెడ్డి,ఇండ్ల శ్రీకాంత్,అత్యాల ఇషాక్, గోచిపాతల విల్సన్,తమ్మినేని ఉమాశంకర్ రెడ్డి,మడతల వెంకటేశ్వర రెడ్డి,షేక్ మున్నా, నర్రా మధు,దర్శి ఫణి,పొంకం పెద్ద యోగయ్య,సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,కోపర్తి రాజశేఖర్ రెడ్డి,మూలే మాల్యాద్రి,కేతినేని శ్రీను,గంజి రవీంద్ర రెడ్డి,తాతపూడి నాని, పలుకూరి భాస్కర్, చెంచులు,బలసాని యోహెూశివా,యర్రబెల్లి సౌర్య,కొండా అశోక్ రెడ్డి,ఈర్ల శ్రీను, కంటూ కేశవ,షేక్ షకీలా, భారతి,సుస్మిత, మహేశ్వరీ,తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు తండ్రి ని పరామర్శించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

గచ్చిబౌలి ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, తండ్రి సత్యనారాయణ రావు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల పరామర్శించారు. తన ఆరోగ్య పరిస్థితి ని హరీష్ రావు అడిగి తెల్సుకున్నారు.

# మహాత్మ జ్యోతి బా పూలే జయంతి

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఐక్యవేదిక వారోత్సవాల్లో భాగంగా టౌన్ హాలుకు పూలే భవన్ నామకరణం చేయాలని ప్రభుత్వాధికారులను ఎమ్మెల్యేని కోరుతూ, ఈరోజు నుండి 45 రోజులు ప్రజా సమస్యల వారోత్సవాలు జరుపుకోవాలని నిర్ణయించుకుని ఈరోజు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు బీసీ కురుమన్న, సతీష్ యాదవ్, గంధం నాగరాజులు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం, కుల వివక్షను వేరు చేయడం కోసం, ఆడవారి అభ్యున్నతికి చదివే ముఖ్యమని భావించి వారి చదువు కోసం పోరాడిన వ్యక్తిని భారత దేశంలో మొదటి మహాత్మునిగా కీర్తింపబడిన జ్యోతిరావు పూలే జయంతిని జరుపుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని, రాబోవు ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి కూడా ఘనంగా జరుపుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈరోజు నుండి ప్రజా సమస్యలు కమిటీలతో విస్తృతంగా పర్యటిస్తామని సతీష్ యాదవ్ తెలిపారు.

## ఆ 400 ఎకరాలు ముమ్మాటికి అటవీ భూమే: కేటీఆర్


**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఆ 400 ఎకరాలు ముమ్మాటికి అటవీ భూమే కేటీఆర్
సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం ఆ 400 ఎకరాలు ముమ్మాటికి అటవీ భూమే అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. రిజర్వ్ ఫారెస్ట్ అని ప్రత్యేకంగా డిక్లేర్ చేయకపోయినా అడవులకు ఉండాల్సిన లక్షణాలు ఉంటే యాజమాన్య హక్కులు ఎవరి పేరు మీద ఉన్నా దాన్ని అటవీ భూమిగానే గుర్తించాలని 1996లో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పారు. అలాంటి భూముల లెక్కలు తీయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు కూడా ఇచ్చిందని గుర్తించారు.

## మినరల్ వాటర్ తాగితే ఏమవుతుంది...?

**ఉదయం న్యూస్**




మినరల్ వాటర్ వల్ల శరీరానికి అవసరమైన కాల్షియం,సోడియం, పాస్పరస్, సల్ఫర్, మెగ్నీషియం అందవు. ఈ వాటర్ తాగే వారిలో త్వరగా మోకాళ్ల నొప్పులు వస్తున్నట్లు వైద్యులు గుర్తించారు.దీంతో పాటు రక్తంలో హిమోగ్లోబిన్ తగ్గడం, రోగ నిరోధక శక్తి తగ్గిపోవడం జరుగుతుందన్నారు.త్వరగా జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు. వీలైనంత వరకు ప్లాస్టిక్ బాటిళ్లలో అమ్ముతున్న మినరల్ వాటర్ని తాగొద్దని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ఒంటిమిట్టలో శ్రీ సీతారామ లక్ష్మణులకు స్వర్ణ కిరీటాలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామాలయానికి సుమారు రూ.6.60 కోట్ల విలువైన మూడు వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలను, పెన్నా సిమెంట్స్ అధినేత ప్రతాప్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కూడి శుక్రవారం నాడు విరాళంగా అందించారు.దాదాపు 7 కేజీల బంగారంతో తయారు చేసిన ఈ స్వర్ణ కిరీటాలను ఆలయంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావులకు దాత అందించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ కిరీటాలను శ్రీ సీతారామ లక్ష్మణుల మూలమూర్తులకు అలంకరించారు.

## ఎండిన డొక్కల మడుగు... అడవి జంతువులకు దాహార్తి...!

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా శేషాచల నల్లమల అటవీ ప్రాంతం గంగనపల్లె రిజర్వ్ ఫారెస్ట్ లోని డొక్కల కొండ క్రింద ఉండే డొక్కల మడుగు ఎప్పుడూ ఎండనిది ఈ ఏడాది ఎండిపోయిందని మైదుకూరు కు చెందిన రచయిత,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డొక్కల మడుగు పురాతన కాల%శీ% నుండి అడవి జంతువులకు ప్రాణాధారమని చెప్పారు.ఈ ఏడాది జనవరి నెలలో నీరు పుష్కలంగా, ఫిబ్రవరి మాసంలో నీటిమట్టం తగ్గి, మార్చి 31 నాటికి పూర్తిగా తగ్గి అడవి జంతువులకు దాహార్తి తీర్చుకోవటానికి ఇబ్బంది కరమైన పరిణామం ఏర్పడిందన్నారు

ఈ ఏప్రిల్ మాసం, రానున్న మే మాస%శీ%లో అడవి జంతువులు మరింత క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.డొక్కల మడుగు వద్దకు ఎక్కువగా ఎలుగుబంట్లు, విశిష్టమైన బంగారు నక్కలు (ఈ ప్రాంత%శీ% లోని అరుదైన జాతి ), దుప్పులు, కొండ గొర్రెలు, అప్పుడప్పుడు రేస్ కుక్కలు సంచరిస్తూ దాహార్తిని తీర్చుకుంటాయన్నారు. ఈ అటవీ ప్రాంతంలో గతంలో తోడేళ్లు, హైనాలు సంచరిస్తూ ఇక్కడ దాహార్తిని తీర్చుకునేవన్నారు. ఇవి ఇక్కడ అంతరించి పోయాయని అలాంటి పరిస్థితి భవిష్యత్తులో బంగారు నక్కలకు కూడా ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ అరుదైన జాతి నీ కాపాడుకోవడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి పర్యావరణాన్ని కాపాడాలని రమేష్ అంటున్నారు..ప్రస్తుతం అత్యల్ప%శీ%గా ఉన్న నీరు కలుషితమై జంతువుల దాహార్తికి నోచుకోవడం లేదని వివరించారు.ఈ మడుగు లో పూడిక తీసి, నీటిమట్టం పెంచి జంతువుల దాహార్తిని తీర్చాలని బొమ్మిశెట్టి కోరుతున్నారు.. మడుగు విషయాల గురించి కొలుములపల్లె పంచాయితీ లింగారెడ్డిపల్లెకు చెందిన నాగ మల్లారెడ్డి తనకు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఏ స్వచ్ఛంద సంస్థలైన ముందుకు వచ్చి కడప అటవీ శాఖ అధికారి కుందనూరు ప్రసాద్ తో సంప్రదించి ఉపాధి హామీ పథకంలో ఉన్న నిధులను ఉపయోగించి జంతువుల దాహార్తిని తీర్చవచ్చని రమేష్ కోరారు..

## బద్వేల్‌లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం దిశగా అడుగులు

### ప్రత్యేక వ్యూహరచనతో ముందుకు సాగుతున్న టిడిపి నేతలు

**బద్వేలు, ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి బద్వేలు నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి లు అహర్నిశలు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా ప్రత్యేక ప్రణాళికతో ఎప్పటికప్పుడు ఆయా మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలతో సమాలోచనలు జరుపుతూ పావులు కదుపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి మండలంలోను, గ్రామాల్లోను దీటుగా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా విద్యా కమిటీ చైర్మన్ ల ఎంపికలో తమదైన శైలిలో వ్యూహ రచన గావించారు. రితీష్ రెడ్డి తన తాత వీరారెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని పేద ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వింటూ పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. వైసిపి హయాంలో జరిగిన కబ్జాలను వెలికి తీసే దిశగా చర్యలు చేపడుతూ మరోవైపు తెలుగుదేశం పార్టీకి గౌరవం పెంచేదిశగా కార్యకర్తలు నడవాలంటూ హెచ్చరికలు జారీ చేస్తూనే వస్తున్నారు. ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన తాను ముందు ఉంటానంటూ.. చేపడుతున్న చర్యల్లో భాగంగా ఏర్పడుతున్న పలు అపోహలను తుడిచిపెట్టే దిశగా రితీష్ రెడ్డి కార్యాచరణను చేపట్టారు.

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గాను తల్లి విజయమ్మ తో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ గ్రామస్థాయి నుంచి టిడిపిని బలోపేతం చేసే దిశగా సన్నాహాలు చేస్తున్నారు. అంతేకాకుండా బూతు స్థాయిలో కూడా పార్టీ సభ్యత్వాన్ని పెంపొందించేలా బూత్ కార్యకర్తలతో సమాలోచనలు జరుపుతున్నారు. జిల్లాస్థాయిలో సభ్యత్వ నమోదులో బద్వేలును కూడా ముందువరుసలో ఉండేలా చేస్తూ ..మరోపక్క నీటి సంఘాల చైర్మన్ల ల గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చలు జరుపుతూ తెలుగుదేశం పార్టీ కార్యాలయం కళకళలాడుతున్నదని పార్టీ అభిమానులు పేర్కొంటున్నారు.కూటమి నాయకులను సైతం కలుపుకొని ముందుకు సాగుతున్న రితీష్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో.. తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ విజయాన్ని సొంతం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు ఇప్పటినుంచే కొనసాగిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## బద్వేలులో 54 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం ఒకరి అరెస్టు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**






బద్వేలు పట్టణం ఆంజనేయ నగర్ లోని ఓ ఇంట్లో 54 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు ఈ కేస్ కు సంబంధించి ఒకరిని అరెస్టు చేశారు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని ప్రభుత్వ గోడౌన్ కు తరలించారు అతనిపై పోలీసులు కేసు నమోదు చేశారు కాగా చాలా సంవత్సరాలుగా అతను రేషన్ బియ్యాన్ని సేకరించి తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు కాగా బద్వేలు పట్టణంలో సునీల్ అనే వ్యక్తి అతని సోదరులు రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు తరలించడంలో ఆరితేరి పోయారు ఈ విషయం అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

**నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఏప్రిల్ 11**



: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పల్నాడు రోడ్ లోని జ్యోతిరావు పూలే విగ్రహనికి పల్నాడు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ కార్యాలయలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ చేతి వృత్తుల వారికి స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సబ్సిడీ రుణాల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహిళలుకు విద్యా అవకాశాలు కల్పించడంలో ఎనలేని కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం మనందరికీ ఆదర్శమని నాటి సమాజంలో మహిళల పాఠశాలకు వెళ్లి చదువుకొని అవకాశాలు లేని సమయంలో తన భార్య సావిత్రిబాయి పూలేతో మొట్టమొదట మహిళా పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలను విద్యా వికాశాలను కల్పించిన మహోన్నతమై వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. కులం, మతం పేరుతో సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తున్న నాటి రోజుల్లో సమ సమాజ స్థాపనకు కృషి చేసి మానవులంతా ఒకటే అని చాటి చెప్పిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. సమాజంలో నిరక్షరాస్యత పారద్రోలి వివేకవంతులు అయినప్పుడే సమాజం అనేక రుగ్మతల నుండి బయటపడి నవసమాజ స్థాపన జరుగుతుందని నమ్మిన వ్యక్తిగా పూలే ఆదిశాగా తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు.

నేటి సమాజం తరం ఇలాంటి మహానుభావుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని చెడు రుగ్మతల నుండి బయట పడాలని కోరారు. అదే స్ఫూర్తితో రాష్ట్రంలో ముఖ్యమంత్రి

నారా చంద్రబాబు నాయుడు విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని ఎన్నో యూనివర్సిటీలు నెలకొల్పారని స్పష్టం చేశారు. వెనుకబడిన వర్గాలకు దళితులకు సంక్షేమ హాస్టలను ఏర్పాటు చేసి ఎందరోకొ చదువుకునే అవకాశాలను కల్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పి .సి రాయులు ఆధ్వర్యంలో ఘనంగా కస్తూర్బా గాంధీ జన్మదిన వేడుకలు

**ఉదయం న్యూస్ తిరుపతి జిల్లా ప్రతినిధి**




స్థానిక గాంధీ రోడ్డు లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ డాక్టర్ పి.సి. రాయలు ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ గారి 156వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి నగర డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ , టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మబ్బు దేవ నారాయణ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు , బిజెపి నాయకులు హాజరైనారు ఈ సందర్భంగా మొదట అతిధులసే కస్తూర్బా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం అతిధులచే కేక్ కట్ చేసి అనంతరం వేయి మందికి అన్నదానము వస్త్ర దానము చేయడం జరిగినది ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పి.సి.రాయులు మాట్లాడుతూ ప్రతి ఏటా క్రమం తప్పకుండా కస్తూర్బా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుతున్నామని కస్తూర్బా గాంధీ దక్షిణాఫ్రికాలో గాంధీతో కలిసి భారతీయుల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహిళ అని 1942లో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నా రని అనేక సామాజిక ఉద్యమాలలో పాల్గొన్నారు ఆమె త్యాగం ధైర్యం సేవ మూర్తిగా చరిత్ర లో నిలిచిపోయారని తెలియజేస్తూ అలాగే ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరములుగా అనేక సేవా కార్యక్రమాలు ముఖ్యంగా మహిళలకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.నగర మేయర్ ఆర్ .సి. మునికృష్ణ గారు మాట్లాడుతూ డాక్టర్ పి .సి .రాయులు నిరంతర సేవా కార్యక్రమాలను కొనియాడుతూ ఈ సందర్భంగా ఈరోజు కస్తూర్బా గాంధీ జయంతి పురస్కరించుకొని పేద మహిళలకు అన్నదానము వస్త్రధానము చేయడము ఆయన గొప్ప మనసుకు తార్కానమని తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ యొక్క సేవలను కొనియాడుతూ అలాగే ట్రస్ట్ చైర్మన్ పి. సి. రాయులు సేవా కార్యక్రమాలను కొనియాడారు.బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ పి .సి .రాయులు మన ప్రాంత వ్యక్తి అయినందుకు చాలా గర్వంగా ఉందని గత

20 సంవత్సరములుగా ట్రస్టు ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు ముఖ్యంగా మహిళలకు నిరంతర సేవా కార్యక్రమాలు చేస్తూ ఈరోజు కస్తూర్బా గాంధీ జయంతి సందర్భంగా వెయ్యి మందికి పేదలకు అన్నదానము వస్త్ర దానము చేయడము చాలా గొప్ప విషయమని ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు నాకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారుయొక్క కార్యక్రమమునకు తెలుగుదేశం, బిజెపి స్థానిక నాయకులు మరియు బండి మధుసూదన్ రెడ్డి, ఉదయగిరి కృష్ణ మూర్తి, ఉమాపతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐకానిక్ హర్ష కు జన్మదిన శుభాకాంక్షలు

**ఉదయం న్యూస్:-**



మాఅబ్బాయి పుట్టినరోజు శుభ సందర్భముగా ఇవే మా దీవెనలతో తండ్రి మిలట్రీ సురేష్, (టిడిపి నాయకుడు) తల్లి మాధవి (జర్నలిస్ట్) అన్నయ్య యశ్వంత్, నాయనమ్మ మిల్ట్రీ కృష్ణమ్మ, బాబాయ్ రమేష్, పిన్ని సోమేశ్వరి, పెదనాన్న ఎం.వెంకటేష్, పెద్దమ్మ ఏం.సరస్వతి, అక్కయ్యలు ఎం.శ్రీవాణి , ఎం.అనిత , మామయ్యలు కరాటే అంజి, ఆనంద్, శ్రీనివాసులు, అత్తమ్మలు సుప్రియ , రాఘవేని , శశికళ, రాజేశ్వరి, మరియు ఫ్రెండ్స్ మరొక్కసారి శ్రీ హర్షకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దపల్లి జిల్లాకు భూకంపం హెచ్చరిక.?

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఉదయం న్యూస్**




పెద్దపల్లి జిల్లాకు భూకంప హెచ్చరిక జారీ చేశారు ఈనెల గురువారం నుంచి 17 మధ్య ఈ భూకంపం వచ్చే అవకాశం ఉన్నట్లు ఎపిక్ ఎర్త్ క్వేక్ రీసెర్చ్ ఎనాలసిస్ సెంటర్ తెలిపింది. దీని ప్రభావం పెద్దపల్లి జిల్లా రామగుండం పై ఉండే అవకాశం ఉన్నట్లు గుర్తించింది.

రామగుండం లో భూకంపం సంభవించే అవకాశం ఉన్నట్లుగా ఆ సంస్థ తన ట్విట్టర్ లో పేర్కొంది. దీంతో పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతు న్నారు. కొద్దిరోజుల క్రితం బ్యాంకాక్, మయన్మార్ లలో సంభవించిన భూకంపం దాటికి భారీగా ప్రాణ నష్టం ఆస్తి నష్టం సంభవించిన విషయం పాఠకులకు తెలిసిందే.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రాంతంలోని పెద్దపల్లి జిల్లా రామగుండం కు భూకంప హెచ్చరిక జారి కావడం పట్ల సర్వత్ర ఆందోళన నెలకొంది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో స్వల్ప భూకంపం జరిగిన దాని తీవ్రత అత్యధికంగా ఉండే అవకాశం ఉంది. రామగుండం పారిశ్రామిక ప్రాంతం పూర్తిగా సింగరేణి భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులు విస్తరించి ఉండటంతో ప్రమాద తీవ్రత అత్యధికం గా ఉండే అవకాశం ఉంటుందని సమాచారం.భూకంప తీవ్రతపై ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి అధ్యక్షుడు అప్క గజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలేకు నిర్మల్ జిల్లాలో ఘన నివాళుల.


**ఉదయం న్యూస్ వనపర్తి.**



విద్యపై యువతలో చైతన్యం కల్పిద్దాం: అప్క గజేందర్ యాదవ్ నిర్మల్ జిల్లా బీసీ మహిళలు నేతలుబహుజనుల మహానాయకుడు, సామాజిక సమానత్వానికి పునాది వేసిన విజ్ఞాన యోధుడు మహాత్మా జ్యోతిరావు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా, నిర్మల్ జిల్లా నవ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్రనవ సంఘర్షణ సమితి అధ్యక్షుడు అప్క గజేందర్ యాదవ్ నిర్మల్ జిల్లాజిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ముదిరాజ్, జిల్లా యువత యువకులు మహిళలుఅసెంబ్లీ మహిళా అధ్యక్షులు అనురాధ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ "ఈ ప్రభుత్వాలు పూలే ఆశయాలను పక్కన పెట్టి, బడుగు బలహీన వర్గాలకు విద్యా అవకాశాలు తగ్గిస్తున్నాయి. స్కాలర్‌షిప్‌లు తగ్గించటం, బీసీలకు న్యాయం జరగకపోవటం తగదు. ఇది సామాజిక న్యాయంపై చేసిన దాడి.""బీసీ యువత ఫోన్ పట్టుకుని రీల్‌లలో కాదు, పుస్తకం పట్టుకుని భవిష్యత్తును మార్చే యోధులుగా మారాలి. చదువే బీసీ యువతను గౌరవ స్థాయికి తీసుకెళ్తుంది. పూలే ఆశయాలను నెరవేర్చాలంటే విద్యే ఆయుధంగా మారాలి" అని తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి అధ్యక్షుడు అప్క గజేందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## సర్కారు సన్న బియ్యం ఎఫెక్ట్ దిగొస్తున్న సన్న బియ్యం రేట్లు:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



క్వింటాల్కు రూ.400 నుంచి రూ.600 వరకు తగ్గిన రేటు

ఇప్పటికే జిల్లాల్లో 80 శాతం సన్నబియ్యం పంపిణీ

సన్న బియ్యం ధరలు దిగొస్తున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో మార్కెట్లో బియ్యం ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల వరకు ఫైన్ క్వాలిటీ రైస్ ధరలు క్వింటాల్ రూ.6,500 నుంచి రూ.5,800 వరకు పలికాయి. ఇప్పుడు క్వింటాల్ కు రూ.5 వేల లోపే ధర పలుకుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్న రకం వరి సాగును ప్రోత్సహించింది. సన్న వడ్లకు క్వింటాల్కు రూ.500 బోనస్ ప్రకటించింది. దీంతో అటు ప్రభుత్వం, ఇటు మిల్లర్లు పోటీపడి సన్న వడ్లు కొనుగోలు చేశారు.

# ఓలాకు ఊహించని షాక్..



నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ సంస్థకి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వార్నింగ్ లెటర్ పంపించింది. ఈ క్రమంలో ఓలా కంపెనీ షేర్లు భారీగా పడిపోతున్నాయి. ఉదయం మార్కెట్లు ఆరంభమైన కొద్ది సమయానికి 5 శాతానికిపైగా నష్టపోయింది.

ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్‌కు ఊహించని షాక్ తగిలింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వార్నింగ్ లెటర్ పంపించింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు హెచ్చరిక లేఖ వచ్చిన ట్లు వార్తలు బయటకు రావడంతో ఓలా కంపెనీ షేర్లు భారీగా పడిపోతున్నాయి. ఒక దశలో 5 శాతం మేర క్షీణించాయి. మధ్యాహ్నానికి కాస్త కోలుకుని రూ. 77 వద్ద ట్రేడింగ్ అవుతున్నాయి. వార్నింగ్ లెటర్ వివరాలు తెలుసుకుందాం.

సాధారణంగా ఏ కంపెనీ అయిన అన్ని ప్రణాళికల వివరాలను ముందుగానే ఎక్స్ఛేంజీలకు తెలియజేయాల్సి ఉంటుంది. కానీ ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ సీఈఓ భవీశ్ అగర్వాల్ తన రిటైల్ స్టోర్ల సామర్థ్యాన్ని 4 రెట్లు పెంచుతున్నట్లు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముందుగానే వెల్లడించారు. తమ కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రస్తుతం 800 ఉన్న స్టోర్ల సంఖ్యను 4000కు పెంచుతున్నట్లు తెలిపారు. ఒకేసారి 3200 స్టోర్లను తెరుస్తున్నట్లు 2024, డిసెంబర్ 2, ఉదయం 9.58 గంటల ప్రాంతంలో ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ తర్వాత స్టాక్ ఎక్స్ఛేంజీలకు మధ్యాహ్నం 1.36 గంటల నుంచి 1.41 గంటల సమయంలో అందించినట్లు సెబీ తెలిపింది.

మార్కెట్ రెగ్యులేటర్ నియమాల ప్రకారం స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన సంస్థలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు, ప్రణాళికలు ఇతర సమాచారాన్ని ఏ సందర్భాల్లోనైనా బహిర్గతం చేసే ముందే స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలపాల్సి ఉంటుంది. కానీ ఓలా మాత్రం స్టోర్ల ఓపెనింగ్ సమాచారాన్ని మొదట బహిర్గతం చేసి ఆ తర్వాత ఎక్స్ఛేంజీలకు తెలిపిందని సెబీ వార్నింగ్ లెటర్‌లో పేర్కొంది. రెగ్యులేటర్ నిబంధనలు పాటించడంలో ఓలా విఫలమైందని పేర్కొంది. నిబంధనలు ఉల్లంఘనల్ని తీవ్రంగా పరిగణనించి హెచ్చరిక లేఖ జారీ చేసినట్లు తెలిపింది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని హెచ్చరించింది. సెబీ లేఖపై స్పందించిన ఓలా.. హెచ్చరికల కారణంగా ఆర్థికపరమైన చిక్కులేమీ ఉండవని తెలిపింది. ఈ వివరణతో షేర్లు కోలుకున్నాయని చెప్పవచ్చు.

**ఓలా షేరు ధర..**

మధ్యాహ్నం 2 గంటల సమయంలో 1.34 శాతం నష్టంతో రూ.78.10 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఒక దశలో ఇంట్రాడే కనిష్ఠ స్థాయి రూ. 75.16 స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత ఓలా ప్రకటనతో కాస్త కోలుకుంది. ఓలా ఆల్ టైమ్ హై స్థాయి రూ. 157 వద్ద ఉండగా.. ఆల్ టైం కనిష్ఠ స్థాయి రూ. 66.66 వద్ద ఉంది.

# రత్నాభరణాలపై జీఎస్టీ తగ్గింపు..?

పన్నుల హేతుబద్ధీకరణ సహా వ్యాపారానికి సహకారం అందించేందుకు రుణ లభ్యత పెంచాలని అడిగినట్లు అఖిల భారత రత్నాభరణాల మండలి ఛైర్మన్ రాజేశ్ రోక్డే తెలిపారు. ఈ మేరకు మంగళవారం రోజు ఒక ప్రకటన విడుదల చేశారు. గోల్డ్ రేట్లు ప్రస్తుతం భారీగా పెరుగుతున్నందున.. ప్రస్తుత జీఎస్టీ రేట్లతో పరిశ్రమ, వినియోగదారులపై అధిక భారం పడుతోందని రాజేశ్ అభిప్రాయపడ్డారు. అందుకే రాబోయే బడ్జెట్‌లో ఈ రంగంపై జీఎస్టీని ప్రస్తుతం ఉన్న 3 శాతం నుంచి 1 శాతానికి తగ్గించాలని తాము ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఇంకా నిబంధనల పాటింపును ప్రోత్సహించేందుకు కూడా ఇది ఉపకరిస్తుందని చెప్పారు. మరోవైపు జీఎస్టీ పన్ను రేట్ల తగ్గింపు వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అధికారిక కొనుగోళ్లు ఇంకా పెరుగుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు రోక్డే. ప్రయోగ శాలల్లో అభివృద్ధి చేసిన వజ్రాల పై జీఎస్టీ రేట్లను తగ్గించాలని జీజేసీ కోరింది. ప్రస్తుతం సహజసిద్ధంగా లభించే వజ్రాలకు, ల్యాబ్స్‌లో అభివృద్ధి చేసిన వజ్రాలకు ఒకటే జీఎస్టీ రేటు వర్తిస్తోంది. జువెల్లరీ రంగంకోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేటాయించాలని..రాష్ట్రాల వారీగా నోడల్ అధికారుల్ని నియమించాలని కోరింది. ఆభరణాల కొను గోలుకు కూడా ఈఎంఐ అంశాన్ని పరిశీలించాలని కూడా తాము ప్రభుత్వాన్ని కోరినట్లు జీజేసీ వైస్ ఛైర్మన్ అవినాశ్ గుప్తా తెలిపారు.

# కొత్త పన్ను శ్లాబులతో ఇదే బెనిఫిట్..



2024 బడ్జెట్ సమయంలో కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక మార్పులు చేసిన సంగతి తెలిసిందే. పాత పన్ను విధానంలో మాత్రం ఎలాంటి మార్పులు చేయకుండా.. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్ పెంచడంతో పాటు టాక్స్ శ్లాబుల్ని కూడా సవరించింది. దీంతో మధ్యతరగతికి కాస్త ఉపశమనం కలిగింది. ఇప్పుడు గరిష్ఠంగా రూ. 7.75 లక్షల వరకు అస్సలు టాక్స్ ఉండదు. పూర్తి వివరాల్ని చూద్దాం.

2025: భారత్‌లో నిర్దిష్ట ఆదాయం దాటితే పన్ను చెల్లించాలన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం దేశంలో పాత పన్ను విధానం, కొత్త పన్ను విధానం ఉన్నాయి. ఇక కొంత కాలంగా పాత పన్ను విధానంలో అసలు ఎలాంటి మార్పులు చేయట్లేదు కేంద్ర ప్రభుత్వం. త్వరలోనే దీనిని రద్దు చేస్తుందన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో మాత్రం వరుసగా ప్రతి బడ్జెట్‌లోనూ మార్పులు చేస్తూనే ఉంది. 2024 బడ్జెట్ సమయంలో ఇదే విధంగా కొత్త పన్ను విధానం కింద స్టాండర్డ్ డిడక్షన్ పెంచింది. అంతకుముందు రూ. 50 వేలుగా మాత్రమే ఉండగా.. దీనిని రూ. 75 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. పాత పన్ను విధానంలో మాత్రం ఇది రూ. 50 వేలుగానే ఉంది. దీంట్లో మార్పులు చేయలేదు.

కొత్త పన్ను విధానంలో ఇదొక్కటే కాకుండా ఇంకా పన్ను శ్లాబుల్ని కూడా సవరించింది. వేతన జీవులకు, మధ్య తరగతి వారికి ఊరట కలిగించేలా మరింత సరళీకృతం చేసింది. ముఖ్యంగా రూ. 6నుంచి 7 లక్షలు, రూ. 9 నుంచి 10 లక్షల వరకు ఆదాయ బ్రాకెట్లలో ఉండే వారికి ప్రయోజనం చేకూర్చనుంది. ఇందులో కీలక మార్పులు చేసింది.

కనీస పన్ను మినహాయింపు పరిమితి కొత్త పన్ను విధానంలో రూ. 3 లక్షలుగా ఉంది. అంటే రూ. 3 లక్షల వరకు పన్ను చెల్లించాల్సిన పనిలేదు. ఇక గతంలో రూ. 3-6 లక్షల మధ్య పన్ను 5 శాతంగా ఉండగా.. ఇప్పుడు దీనిని రూ. 3-7 లక్షలకు చేర్చారు. ఇంకా రూ. 6 లక్షలపైన ఆదాయం ఉంటే అది 10 శాతం పన్ను పరిధిలోకి వచ్చేది. 2024 బడ్జెట్‌లో మార్పుల నేపథ్యంలో ఇప్పుడు రూ. 7 లక్షల వరకు కూడా 5 శాతం పరిధిలోకే వస్తుంది. ఇంకా రూ. 7-10 లక్షల ఆదాయంపై ఇప్పుడు 10 శాతం పన్ను రేటు ఉంది. గతంలో రూ. 9-12 లక్షలపై 15 శాతం టాక్స్ ఉండేది. ఇప్పుడు 15 శాతం టాక్స్ రూ. 10-12 లక్షలపై వర్తిస్తుంది. ఇక రూ. 12-15 లక్షల ఆదాయంపై 20 శాతం టాక్స్, రూ. 15 లక్షలపై అయితే 30 శాతం పన్ను పడుతుంది.

ఇక కొత్త పన్ను విధానంలో ఇప్పుడు గరిష్ఠంగా రూ. 7.75 లక్షల వరకు టాక్స్ చెల్లించనక్కర్లేదు. స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75 వేలు తీసేస్తే రూ. 7 లక్షలపై టాక్స్ రేట్లు ఎలా ఉంటాయో చూద్దాం. కొత్త పన్ను విధానం కింద రూ. 7 లక్షల వరకు సెక్షన్ 87కింద పన్ను మినహాయింపు ఉన్న సంగతి తెలిసిందే. ఆలోపు ఆదాయం వారు టాక్స్ చెల్లించనక్కర్లేదు. కొత్త పన్ను విధానంలో టాక్స్ రీబేట్ రూ. 25 వేలుగా ఉండగా.. పాత పన్ను విధానంలో రూ. 12,500 గా ఉంది. రూ. 3 లక్షలు ఆదాయం దాటిన వారు టాక్స్ రీబేట్ పొందాలంటే ఐటీఆర్ ఫైల్ చేయాలి.

ఇక్కడ పన్ను లెక్కలు ఎలా ఉంటాయంటే.. ఉదాహరణకు రూ. 7 లక్షల ఆదాయంపై మొదట 0-3 లక్షల వరకు నో టాక్స్ కాబట్టి.. రూ. 3 లక్షలు తీసేయాలి. అప్పుడు ఇంకా రూ. 4 లక్షలు ఉంటుంది. ఇది రూ. 3-7 లక్షల ఆదాయ బ్రాకెట్లోకి వస్తుంది కాబట్టి ఇక్కడ ప్రస్తుతం 5 శాతం పన్ను ఉంది. రూ. 4 లక్షలపై 5 శాతం టాక్స్ అంటే రూ. 20 వేలుగా ఉంటుంది. వాస్తవానికి రూ. 7 లక్షల ఆదాయం ఉంటే ఇంత పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కానీ టాక్స్ రిబేట్ రూ. 25 వేలుగా ఉంది కాబట్టి ఇక్కడ పన్ను చెల్లించాల్సిన పని లేదు. త్వరలో బడ్జెట్- 2025లో మరి ఎలాంటి మార్పులు తీసుకుంటారో చూడాలి.




# రూ.25 వేలు పొందే ఛాన్స్!

ఆదాయపు పన్ను శాఖ కీలక ప్రకటన చేసింది. సెక్షన్ 87ఏ ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఐటీఆర్ ఫామ్స్ అప్డేట్ చేసినట్లు తెలిపింది. దీని ద్వారా రూ.25 వేల వరకు ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునే అవకాశం లభించినట్లయింది.

ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ పొందేందుకు అర్హత ఉన్న ట్యాక్స్ పేయర్లకు శుభవార్త అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం. ఎవరైతే జులై 5, 2024 తర్వాత ట్యాక్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కోల్పోయారో వారికి మరో అవకాశం లభించింది. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు సీబీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకు అవకాశం ఇచ్చింది.

ఇప్పుడు ఐటీఆర్ ఫామ్స్ 2, 3లో అప్డేట్ చేసిన ఎక్సెల్ యుటిలిటీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఆర్థిక సంవత్సరం 2023-24కు సంబంధించిన సెక్షన్ 87ఏ రిబేట్ కోసం క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే యుటిలిటీలు సైతం త్వరలోనే అందుబాటులోకి వస్తాయని తెలిపింది. ఈ మేరకు సోమవారమే ఓ ప్రకటన జారీ చేసింది. కొత్త సదుపాయం ప్రకారం ఐటీఆర్ ఎక్సెస్ యుటిలిటీలో మాన్యువల్‌గా ట్యాక్స్ రిబేట్ కాలమ్ ఎడిట్ చేసుకోవచ్చు. ఆ తర్వాత ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసినట్లు వాలిడేట్ చేయాల్సి ఉంటుంది. అర్హత కలిగిన ట్యాక్స్ పేయర్లందరూ సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకోవచ్చు. వారు బిలెటెడ్ ఐటీఆర్ లేదా రివైజ్డ్ ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ఇ-ఫైలింగ్ ఐటీఆర్ పోర్టల్ ద్వారా ఫైల్ చేసిన ఐటీఆర్‌ని ప్రాసెస్ చేసేందుకు %ుమీూ% ఆధారిత యుటిలిటీ అనేది బ్యాకెండ్‌లో సాయం చేస్తుందని పన్ను నిపుణులు చెబుతున్నారు. స్వల్ప కాలిక మూలధన లాభాలు వంటి ప్రత్యేక ఆదాయం ఉన్నట్లయితే సెక్షన్ 87ఏ పన్ను రాయితీని క్లెయిమ్ చేసేందుకు ఎక్సెస్ ఐటీఆర్ యుటిలిటీలో రిబేట్ కాలమ్‌ను మాన్యువల్‌గా సవరించడం మాత్రమే పరిష్కారంగా సూచిస్తున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం జనవరి 7వ తేదీన ఐటీఆర్ ఫామ్స్ ఐటీఆర్-2, ఐటీఆర్- 3 అప్డేట్ చేసినట్లు తెలిపింది. అయితే హెచ్‌టీఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి రాకపోవడంతో సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు ఇంకా అనుమతించడం లేదని పలువురు ట్యాక్స్ పేయర్లు ఫిర్యాదులు చేస్తున్నారు. ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకే అవకాశం ఉంది. ఇప్పటికే వారం గడిచి పోయిన క్రమంలో మళ్లీ ఆందోళన నెలకొంది. హెచ్‌టీఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి తీసుకురాకపోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.




# హమాస్‌కు ట్రంప్ వార్నింగ్

అక్టోబరు 7, 2023 ఈ తేదీ చెప్పగానే ఇజ్రాయేల్ వెన్నులో వణుకుపుడుతుంది. హమాస్ రాసిన మరణశాసనం వారి కళ్లముందు కదలాడుతుంది. ఈ ఘటనతో యావత్తు ప్రపంచం ఉలిక్కిపడింది. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయేల్.. గాజాలోని హమాస్‌పై యుద్ధం ప్రకటించింది. అప్పటి నుంచి హమాస్ స్థావరాలే లక్ష్యంగా భీకర దాడులు కొనసాగిస్తోంది. ఇక, వారి చెరలో బందీలుగా ఉన్నవారిని విడుదల చేయించడానికి అమెరికా సహా పలు దేశాలు ప్రయత్నాలు చేస్తూనే ఉన్న సంగతి తెలిసిందే.

గత 15 నెలలుగా ఇజ్రాయేల్, హమాస్ మధ్య యుద్ధం భీకర పోరాటం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో బందీల విడుదల విషయంలో హమాస్‌కు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు చేశారు. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టలోగా బందీలను వదలిపెట్టాలని, లేకుంటే మీ అంతుచూస్తానని హెచ్చరించారు. ఫ్లోరిడాలోని తన మార్-ఎ-లాగో ఎస్టేట్‌లో తాజాగా ట్రంప్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఈ వ్యాఖ్యలు చేశారు. 'అమెరికా అధ్యక్షుడిగా 2025 జనవరి 20న నేను బాధ్యతలు చేపట్టబోతున్నాను.. ఈలోపు బందీలను హమాస్ విడుదల చేయాలి.. అలా జరగని పక్షంలో ఈ దురాగతాలకు పాల్పడేవారికి నరకం చూపిస్తా... చరిత్రలో చూడని పరిణామాలు చవిచూడాల్సి ఉంటుంది.. వెంటనే బందీలను వదలిపెట్టండి' అని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు.

హమాస్ చెరలో బందీలుగా ఉన్న అమెరికన్ల విడుదలపై చర్చల గురించి మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. గతంలో ఏం జరిగింది అనే దానిపై తాను ఇప్పుడు మాట్లాడదలచుకోలేదని వ్యాఖ్యానించారు. ట్రంప్ ప్రత్యేక "ఏ విధంగానూ ప్రతికూలంగా ఉండాల్సిన అవసరం లేదు... కానీ, అధ్యక్షుడిగా స్థాయికి తగినట్టుగా వ్యవహరించాలి.. నేను బుధవారం దోహాకు వెళ్తున్నాను.. పలు అంశాలపై అక్కడ పురోగతి వస్తుందని ఆశిస్తున్నా.. ఇజ్రాయేల్-హమాస్ మధ్య చర్చలకు నేను విఘాతం కలిగించాలని అనుకోవడం లేదు' అని పేర్కొన్నారు.

కాగా, బందీల విడుదలపై చర్చలు తుది దశకు చేరుకున్నాయని మధ్య ఆసియాలో అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవెన్ చార్లెస్ విట్కాఫ్ వెల్లడించారు. "చర్చలు చివరి దశకు చేరుకున్నాయి.. మేం ఈ విషయంలో గొప్ప పురోగతి సాధించాం.. డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టే నాటికి దీనిపై మేం శుభవార్త ప్రకటిస్తామని ఆశిస్తున్నాం.. బందీలను హమాస్ ఇప్పటికే విడుదల చేయాల్సి ఉంది. కానీ అలా చేయలేదు.. ఇది వారికి అంత మంచిది కాదు. అక్టోబర్ 7 నాటి దాడులు పునరావృతం కాకూడదు.. ఆ దాడుల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయేల్ నుంచి చాలామంది నాకు ఫోన్ చేసి బందీలని త్వరగా విడిపించాలని వేడుకుంటున్నారు. బందీల్లో అమెరికా పౌరులు కూడా ఉన్నారు' అని అన్నారు.

కాగా, ఇజ్రాయేల్‌పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు హమాస్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. ఆ సంస్థ మిలిటరీ విభాగం అల్ కస్సామ్ బ్రిగేడ్.. తమ వద్ద బందీగా ఉన్న అమెరికన్ ఇజ్రాయేల్ పౌరుడు ఎడాన్ అలెగ్జాండర్ వీడియోను విడుదల చేసింది. 'నేను గత 420 రోజులుగా హమాస్ చెరలో ఉన్నాను.. భయంతో మేము రోజుకు వెయ్యిసార్లు చస్తున్నాం. మమ్మల్ని త్వరగా విడిపించండి' అని కన్నీళ్లుపెట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో ట్రంప్ హెచ్చరికలు చేయడం గమనార్హం.



# కెనడా ప్రధాని రేసులో భారతీయులు..

**జస్టిన్ ట్రూడో రాజీనామాతో తెరపైకి అనితా, చాహల్**

కెనడా ప్రధానమంత్రి రేసులో భారత సంతతి వ్యక్తులు ఉన్నారు. కెనడాలో అధికారంలో ఉన్న లిబరల్ పార్టీ నాయకత్వంతో పాటు ప్రధాని పదవికి రాజీనామా చేయనున్నట్లు ఇప్పటికే జస్టిన్ ట్రూడో ప్రకటించిన నేపథ్యంలో.. తదుపరి కెనడా ప్రధానమంత్రి ఎవరా అనేది ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొత్త ప్రధాని వచ్చేవరకు తాను ఆ పదవిలో కొనసాగనున్నట్లు జస్టిన్ ట్రూడో చెప్పిన విషయం తెలిసిందే. ఇంతకీ ఆ భారత సంతతి వ్యక్తులు ఎవరు. వారి బ్యాక్‌గ్రౌండ్ ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.

గత కొంత కాలంగా వ్యక్తం అవుతున్న తీవ్ర వ్యతిరేకతను తట్టుకోలేక తాను రాజీనామా చేయనున్నట్లు కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో సోమవారం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే కెనడా ప్రధాని పదవితోపాటు అధికార లిబరల్ పార్టీ నాయకత్వం నుంచి కూడా తప్పుకోనున్నట్లు జస్టిన్ ట్రూడో స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే కెనడాలో రాజకీయాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే కెనడా తదుపరి ప్రధానమంత్రి ఎవరు అవుతారు అనే ఉత్కంఠ ఇప్పుడు తీవ్రం అవుతోంది. అయితే కెనడా తదుపరి ప్రధాని రేసులో భారత సంతతి నేతల పేర్లు వినిపిస్తున్నాయి. అనితా ఆనంద్, జార్జ్ చాహల్ అనే భారత సంతతి వ్యక్తులు కెనడా ప్రధాని పదవి కోసం ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది.




**అనితా ఆనంద్, జార్జ్ చాహల్ అనే భారత సంతతి వ్యక్తులు కెనడా ప్రధాని పదవి కోసం ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది.**

జస్టిన్ ట్రూడో రాజీనామా నేపథ్యంలో ఆయన స్థానంలో ఎవరిని కూర్చోబెట్టాలి అనే పనిలో లిబరల్ పార్టీ నిమగ్నం అయింది. అయితే లిబరల్ పార్టీ నుంచి ప్రముఖంగా కొంతమంది పేర్లు బాగా వినిపిస్తున్నాయి. కెనడా ప్రధాని రేసులో క్రిస్టినా ఫ్రీలాండ్, మార్క్ కార్నీ, డొమినిక్ లీ బ్లాంక్, మెలనీ జోలీ, ఫ్రాంకోయిస్ ఫిలిప్పీ, క్రిస్టీ క్లార్క్‌లకు అవకాశాలు కనిపిస్తున్నాయి. వీరితో పాటు భారత సంతతి వ్యక్తులు అయిన అనిత ఆనంద్, జార్జ్ చాహల్ పేర్లు కూడా వార్తల్లో నిలుస్తున్నాయి.

తమిళ్, పంజాబీ మూలాలు ఉన్న 57 ఏళ్ల అనితా ఆనంద్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో చదువుకున్నారు. అనితా ఆనంద్ తండ్రి తమిళనాడుకు చెందిన ఫిజీషియన్ కాగా.. ఆమె తల్లి పంజాబ్‌కు చెందినవారు. 2019లో ఓక్‌విల్లే నుంచి ఆమె ఎంపీగా ఎన్నికయ్యారు. అయితే తొలిసారి ఎంపీగా గెలిచిన వెంటనే జస్టిన్ ట్రూడో కేబినెట్‌లో మంత్రిగా అనితా ఆనంద్‌కు చోటు దక్కడం గమనార్హం. ఇక 2019 నుంచి 2021 వరకు ఆమె పబ్లిక్ సర్వీసెస్ మంత్రిగా పని చేశారు. అనంతరం 2 ఏళ్ల పాటు రక్షణమంత్రిగానూ ఉన్నారు. అయితే అనితా ఆనంద్.. కెనడా రక్షణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే ఉక్రెయిన్‌కు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించడం గమనార్హం. గత నెలలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తర్వాత రవాణా, అంతర్గత వాణిజ్య వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

# 24 గంటల్లో 20 సార్లు కంపించిన భూమి



టిబెట్‌ను భారీ భూకంపం వణికించిన విషయం తెలిసిందే. టిబెట్-నేపాల్ సరిహద్దుల్లో మంగళవారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. ఈ దుర్ఘటనలో 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడ్డారు. నేపాల్, భారత్ సహా చైనాలోనూ భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయి.

ముందుగా ఉదయం 6:30 గంటలకు 7.1 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. ఆ తర్వాత రిక్టరు స్కేలుపై 4 తీవ్రతతో పలుమార్లు భూమి కంపించింది. 24 గంటల్లోనే కనీసం 20 సార్లు ప్రకంపనలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. కాగా, టిబెట్ ప్రాంతంలో నిత్యం భూ ప్రకంపనలు చోటు చేసుకుంటుంటాయి. గతేడాది కనీసం 3 తీవ్రతతో వందసార్లు భూమి కంపించింది. అయితే, ఈ స్థాయిలో ప్రకంపనలు (7 తీవ్రతతో) రావడం చాలా అరుదు. 20వ శతాబ్దం ప్రారంభం నుంచి కేవలం తొమ్మిది మాత్రే అధిక స్థాయిలో ప్రకంపనలు నమోదైనట్లు తెలిసింది.

ఇక మంగళవారం సంభవించిన భూకంపం ధాటికి భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం.. 126 మంది ప్రాణాలు కోల్పోయారు. 400 మంది గాయపడ్డారు. వాహనాలు, రోడ్లు ధ్వంసమయ్యాయి. అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ప్రస్తుతం టిబెట్ ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# జనాభా తగ్గుదలపై ఎలాన్ మస్క్ ఆందోళన



ప్రపంచ వ్యాప్తంగా జనాభా తగ్గుదలపై అపరకుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా జనాభా తగ్గుదలపై అపరకుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సవాళ్లలో ఇది ఒకటిగా పేర్కొన్నారు.

జనాభా క్షీణతకు సంబంధించిన ఓ గ్రాఫ్‌నుటెస్లా ఓనర్స్ సిలికాన్ వ్యాలీ ఎక్స్‌లో పోస్టు చేసింది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్, చైనా సహా నైజీరియా, అమెరికా, ఇండోనేషియా, పాకిస్థాన్ వంటి కీలక దేశాల్లో 2018 నుంచి 2100 మధ్య జనాభాలో ఎలాంటి మార్పులు ఉండనున్నాయనే దాన్ని ఈ గ్రాఫ్‌లో చూపించారు. ముఖ్యంగా భారత్, చైనా దేశాల్లో 2100 నాటికి జనాభా క్షీణత తీవ్రంగా ఉంటుందని ఆ గ్రాఫ్‌లో అంచనా వేశారు. ఈ గ్రాఫ్‌ను పోస్టు చేసిన టెస్లా ఓనర్స్ సిలికాన్ వ్యాలీ.. 'జనాభా తగ్గుదల మానవాళికి అత్యంత ముప్పు' అని పేర్కొంది. ఈ ట్వీట్‌ను రీపోస్ట్ చేసిన మస్క్.. 'అవును' అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ప్రెగ్నెంట్స్ తినొచ్చా..

ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉంటే మంచిది. మరీ ముఖ్యంగా ఫుడ్ విషయంలో ఈ నేపథ్యంలో బొప్పాయి తినొచ్చా లేదా అనే అనుమానం ఉంటుంది. దీని గురించి పూర్తి వివరాలు తెలుసుకోండి. ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడు కొన్ని ఫుడ్స్ తినకపోవడమే మంచిది. అందులో బొప్పాయి ఒకటి. బొప్పాయి తింటే అబార్షన్ అవుతుందని చాలా మంది చెబుతారు. దీని గురించి కొండట్టి, మలబార్ మెడికల్ సెంటర్ డా. సఫియా మూసా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో ఈ విషయాన్ని పంచుకున్నారు. పండిన బొప్పాయి.. పండిన బొప్పాయి గర్భిణీలకు చాలా మంచిది. ఇందులో విటమిన్ ఎ, బి,సిలు పుష్కలంగా ఉన్నాయి. అందువల్ల, గర్భిణీలకు మంచిదని సఫియా మూసా చెప్పింది. ప్రెగ్నెంట్స్ చాలా మంది మలబద్ధకంతో బాధపడతారు. బొప్పాయి తింటే ఆ సమస్య తగ్గిపోతుంది. పండిన బొప్పాయి తింటే మంచిదే. కానీ, పచ్చి బొప్పాయి తినొద్దు. పచ్చి బొప్పాయిలో పపైన్ ఉంటుంది. ఇది ఊబకాయానికి కారణమవుతుంది. అందుకే దీనిని అస్సలు తినొద్దు..








పండిన బొప్పాయితో లాభాలు.. పండిన బొప్పాయిలో విటమిన్స్ ఎ, బి, సి అలాగే పొటాషియం, బీటా కెరోటిన్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇది గర్భిణీల ఆరోగ్యానికే కాదు.. వారికి పుట్టబోయే పిల్లల నరాల ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. గర్భధారణ సమయంలో మంచి ఇమ్యూనిటీని పెంచి అనేక సమస్యల నుంచి కాపాడతాయి. ఈ పండుని తినడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది. ఉదయాన్నే అలసటగా ఉన్నవారు బొప్పాయి తినడం మంచిది. దీని వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ పెరుగుతుంది. అయితే, బొప్పాయి డాక్టర్ సలహాతో తీసుకుంటే తల్లిపాలు పెరుగుతాయి. ఎలాంటి వాటిని ఎంచుకోవాలి.. మంచిగా పండిన పండుని ఎంచుకోవాలి. ఇది ఆరెంజ్ కలర్‌లో ఉంటుంది. పాడైపోయిన బొప్పాయి తినకపోవడం మంచిది. అయితే, తినే ముందు కచ్చితంగా డాక్టర్‌ని అడిగి తినాలి. అతిగా తీసుకోకూడదు. ఈ పండు తిన్నప్పుడు మీకు అసౌకర్యం, అజీర్ణం లేదా రక్తస్రావం అనిపిస్తే డాక్టర్‌ని సంప్రదించాలి.





# పేషెంట్స్.. సీతాఫలం తినొచ్చా..?



షుగర్ సీతాఫలం మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మనకు తెలుసు. అయితే, కొంతమందికి సీతాఫలం తినడానికి కొన్ని సందేహాలు ఉంటాయి. మార్కెట్లో సీతాఫలాలు సందడి చేస్తున్నాయి. అమృతంలా ఉండే ఈ పండును ఇష్టపడనివారుండరు. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు.. ఎంజాయ్ చేస్తూ తింటూ ఉంటారు. దీని రుచిలోనే కాదు.. పోషకాలూ అద్భుతంగా ఉంటాయి. దీనిలో సి-విటమిన్‌తోపాటు ఎ, బి, కె విటమిన్లూ, ప్రొటీన్లూ, కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. సీతాఫలం తింటే..రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. ఇది శరీరానికి చలువ చేయడంతో పాటు రక్తహీనత సమస్య నుంచి రక్షిస్తుంది. ఇందులో ఉండే కాపర్ మనం తీసుకునే ఆహారం త్వరగా జీర్ణమవడంలో సహాయపడుతుంది. అయితే కొంతమంది.. దీని తినడానికి సందేహిస్తూ ఉంటారు. సీతాఫలం గురించి వారికి ఎన్నో అనుమానాలు ఉంటుంటాయి. బరువు పెరుగుతారా..? సీతాఫలం తింటే.. బరువు పెరుగుతారనే సందేహం చాలామందికి ఉంటుంది. అయితే, ఇది అపోహ మాత్రమే అని నిపుణులు అంటున్నారు. సీతాఫలంలో కొవ్వులు, క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. దీనిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావన కలిగేలా చేస్తుంది. తద్వారా ఎక్కువ సమయం ఆహారం తీసుకోకుండా ఉండి క్రమంగా బరువు తగ్గచ్చు. సీతాఫలంలో ఉండే విటమిన్ బి6 కడుపుబ్బరం, అజీర్తి, అల్సర్లు.. వంటి సమస్యల నుంచి విముక్తి కలిగిస్తుంది. పీసీఓఎస్ ఉంటే తినొచ్చా..? పీసీఓఎస్ ఉన్న వారిలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా అలసట, నీరసం, మూడ్ స్వింగ్స్, చికాకు.. వంటివి సమస్యలు ఎదురవుతాయి. సీతాఫలంలో ఐరన్ అధికంగా ఉంటుంది. ఐరన్ ఈ సమస్యలను దూరం చేస్తుంది. పీసీఓఎస్ ఉన్నవారు సీతాఫలం తింటే.. మంచిదని నిపుణులు అంటున్నారు. ఈ పండులోని ఫైబర్ – గర్భిణుల్లో మలబద్ధకాన్ని తగ్గించడంతో పాటు, యాంటీ ఆక్సిడెంట్లు – వికారం, వాంతులు.. వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. గుండె సమస్యలు ఉంటే మంచిది కాదా..? శరీరంలో మెగ్నీషియం లోపిస్తే గుండెపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి మెగ్నీషియం నిండి ఉన్న సీతాఫలం ఆ సమస్యను నివారిస్తుంది. ఇక ఇందులో ఉండే ఇతర ఖనిజాలు, విటమిన్ 'సి' రక్తప్రసరణ వ్యవస్థను మెరుగుపరిచి గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. షుగర్ ఉంటే తినకూడదా..? సీతాఫలం చాలా మధురంగా ఉంటుంది. దీంతో, షుగర్ పేషెంట్స్ సీతాఫలం తినడానికి సందేహిస్తూ ఉంటారు. అయితే, సీతా ఫలంలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. కాబట్టి మధుమేహ ఉన్న వారు ఎలాంటి భయం లేకుండా సీతా ఫలాన్ని తినవచ్చు. అయితే, మితంగానే తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.



# రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోతున్నారా..?




అయితే ఈ అనారోగ్యాల ముప్పు తప్పదు జాగ్రత్త..! రాత్రి త్వరగా నిద్రపోయి, తెల్లవారుజామునే నిద్రలేవాలని పెద్దలు అంటూ ఉంటారు. అయితే, మనలో చాలామంది దీనికి రివర్స్ ఫాలో అవుతూ ఉంటారు. ఈ డిజిటల్ యుగంలో.. యువత, కాలేజీ స్టూడెంట్స్ అర్ధరాత్రి వరకు ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ముందేసుకుని కూర్చుంటున్నారు. కొందరు పనిలో పడి.. రాత్రి 12 దాటినా మెలకువగానే ఉంటున్నారు. రాత్రి బాగా పొద్దుపోయాక నిద్ర పోవడం, ఆలస్యంగా లేవడం వల్ల మన 'జీవ గడియారంలో ఎన్నో మార్పులు జరుగుతాయని నిపుణులు అంటున్నారు. దీంతో శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరిస్తున్నారు. బ్రిటన్‌లోని నార్త్ వెస్ట్రన్, సర్రే యూనివర్సిటీలు ఇటీవల జరిపిన పరిశీలన ప్రకారం.. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోయేవారిలో డయాబెటిస్, మానసిక సమస్యలు, నాడీ సంబంధ సమస్యలు, ఉదర కోశ, గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతాయని వెల్లడైంది. ఆయుర్దాయం తగ్గిపోతుంది.. లాన్సెంట్ ఆరోగ్య అధ్యయనంలో భాగంగా దక్షిణ కొరియాలోని 3757 మందిని ఒక బృందం పరిశీలించింది. 16.7 సంవత్సరాల పరిశోధన తర్వాత, 40 నుంచి 69 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు నిద్రపోవడానికి ఎక్కువ సమయం తీసుకునేవారి ఆయుర్దాయం తగ్గే ప్రమాదం ఉందని గుర్తించారు. మనం ఆరోగ్యంగా ఉండటానికి నిద్ర చాలా ముఖ్యమైన అధ్యయనం స్పష్టం చేసింది.









అభిజ్ఞా పనితీరు దెబ్బతింటుంది.. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోవడం వల్ల.. జ్ఞాపకశక్తి, నిర్ణయం తీసుకోవడం, సమస్య-పరిష్కారం వంటి అభిజ్ఞా విధులు దెబ్బతింటాయి. ఇది ఏకాగ్రత, ఉత్పాదకతపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. శారీరక, మానసిక శ్రేయస్సు కోసం నిద్ర చాలా అవసరం. దీర్ఘకాలిక నిద్రలేమి అభిజ్ఞా పనితీరు, మానసరిక స్థితి, మొత్తం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. బరువు పెరుగుతారు.. నిద్రవిధారం క్రమరహితంగా ఉంటే.. హార్మోన్ల సమతు ల్యతపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా ఆకలి, జీవక్రియలను నియంత్రిస్తాయి. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోయేవారికి.. ఊబకాయం, అధిక బరువు ముప్పు పెరుగుతుంది. నిద్ర అస్థిరంగా ఉన్నప్పుడు, లెప్టిన్, గ్రెలిన్ వంటి ఆకలి, సంపూర్ణతను సూచించే హార్మోన్లు అసమతుల్యత చెందుతా యి. దీనివల్ల ఆహారం ఎక్కువగా తింటూ ఉంటారు. కేలరీలను సమర్థవంతంగా బర్న్ చేసే సామర్థ్యాన్ని తగ్గించవచ్చు. తద్వారా బరువు పెరుగుతారు. రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది.. దీర్ఘకాలిక నిద్ర లేమి రోగనిరోధక వ్యవస్థపై హానికరమైన ప్రభావాలను కలిగిస్తుంది. శరీరానికి స్థిరంగా తగినంత విశ్రాంతి లేనప్పుడు, అనారోగ్యాలు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించే దాని సామర్థ్యం రాజీపడు తుంది. అవసరమైన రోగనిరోధక కణాలు, ప్రతిరోధకాలను ఉత్పత్తి చేసే రోగనిరోధక వ్యవస్థ సామర్థ్యం తగ్గిపోతుంది. షుగర్ పెరుగుతుంది.. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, రోజూ 7 గంటల కంటే తక్కువ నిద్రపోవడం మధుమేహం నిర్వహణను గణనీయంగా క్లిష్టతరం చేస్తుంది. నిద్రలేమి ఇన్సులిన్ నిరోధకతను పెంచుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం శరీరానికి మరింత సవాలుగా మారుతుంది. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోతే.. హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఈ కారకాలు డయాబెటిస్ ఉన్న వ్యక్తుల్లో బ్లడ షుగర్ లెవల్స్‌ను తగ్గంచడం కష్టం అవుతుంది.



# జుట్టు ఎందుకు రాలుతుంది?





జుట్టు రాలడం నేడు చాలా కామన్ ప్రాబ్లమ్. దీనికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అలాంటి కారణాలు ఏంటి? ఏం చేస్తే సమస్య జుట్టు రాలడం తగ్గుతుందో తెలుసుకోండి. చిన్న పిల్లలు మొదలు పెద్దల వరకూ జుట్టు రాడం అనేది చాలా కామన్ ప్రాబ్లమ్. దీనిని తగ్గించాలంటే ముందుగా నూనె రాయాలని చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటారు కానీ, అది ఒక్కటే సొల్యూషన్ కాదు. నూనె రాస్తే జుట్టు తేమగా మారుతుంది. దీంతో పాటు పోషక లోపం వల్ల కూడా జుట్టు ఊడుతుంది. మన బాడీలోని పోషకలోపం మన జుట్టు ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. కాబట్టి, జుట్టు రాలడం సమస్య అయితే నూనె కొనే ముందు కొన్ని విషయాలు తెలుసుకోండి. జుట్టుకి నూనె రాయకపోవడం వల్లే సమస్య కాదు. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. మనకి ఉన్న హెల్త్ ప్రాబ్లమ్స్ కూడా జుట్టు ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తాయి. పౌష్టికాహారం తీసుకోకపోతే జుట్టు ఆరోగ్యాన్ని నాశనం చేస్తుంది. కేవలం అన్నం తింటే సరిపోదు. శరీరానికి పోషకాలు అవసరం. ప్రోటీన్స్ తీసుకోవాలి. అదే విధంగా, కుటుంబం వారసత్వం జుట్టుపై ఎఫెక్ట్ వస్తుంది. బట్టతల వంశపారంపర్యంగా వచ్చే అవకాశం ఉంది. మీ ఇంట్లో ఎవరికైనా సమస్య ఉంటే ఈ సమస్య ఉంటుంది. బాడీలోని హార్మోన్ల మార్పులు జుట్టు రాలడానికి కూడా కారణాలు. థైరాయిడ్, అలోపేసి యా, ఆటో ఇమ్యూన్ సమస్యలు కూడా జుట్టు రాలడానికి కారణాలు. వీటితో పాటు.. ఒత్తిడి, నిద్రలేమి, ఏవైనా సమస్యలకి మందులు వాడడం, ఏదైనా ట్రీట్‌మెంట్ తీసుకోవడం, వృద్ధాప్యం, బరువు తగ్గడం, పొల్యూషన్ వంటి కారణాలు కూడా జుట్టు రాలడానికి కారణాలు.

ఐరన్ లానే ప్రోటీన్ ఫుడ్స్ తీసుకోవడం చాలా ముఖ్యం. మన జుట్టు కెరాటిన్ ప్రోటీన్‌తో తయారవుతుంది. అందువల్ల, మన శరీరంలో ప్రోటీన్ లేకపోవడం జుట్టు ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇది జుట్టు పల్చబడడం, జుట్టు రాలడానికి కారణమవుతుంది. కాబట్టి, పుష్కలంగా ప్రోటీన్ ఫుడ్ తీసుకోండి. ఏం తినాలంటే..ముందుగా చెప్పినట్లు పోషకాల లోపం కారణంగా జుట్టు రాలుతుంది. దీనిని తగ్గించేందుకు ఐరన్ లోపమే కారణం. శరీరంలో హిమోగ్లోబిన్ మనకు మంచి మొత్తంలో ఐరన్ అవసరం. రక్తస్థాయిలు సరిగ్గా ఉన్నప్పుడే యాక్సిడెంట్స్ శరీర కణాలకు చేరుతాయి. వెంట్రుకలకి ఆక్సిజన్ సరిగ్గా అందినప్పుడే జుట్టు కుదుళ్ళు బలంగా అవుతాయి. కాబట్టి ఐరన్ ఫుడ్స్ తీసుకోవాలి.


పోషకాలు.. ప్రోటీన్, ఐరన్‌తో పాటు బయోటిన్ కూడా తీసుకోవాలి. దీనికోసం చాలా మంది బయోటిన్ గమ్మీస్ తీసుకుంటున్నారు. జుట్టు ఆరోగ్యంలో బయోటిన్ చిన్న పాత్రే పోషిస్తుంది. దీని లోపం పెద్దగా ఎఫెక్ట్ చూపించదు. అదే విధంగా, విటమిన్ డి లోపం, జింక్ లోపం, శరీరంలో విటమిన్ ఎ అధికంగా ఉండడం వల్ల జుట్టు రాలిపోతుంది. అదే విధంగా విటమిన్ ఇ లోపం, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ లోపం, విటమిన్ సి లోపం, అలాగే విటమిన్ బి3 లోపం వల్ల జుట్టు రాలిపోతుంది. కాబట్టి ఈ పోషకాలన్నీ శరీరంలో సరిగ్గా ఉండేలా చూడాలి. అయినా తగ్గకపోతే.. చుండ్రు కారణంగా జుట్టు రాలుతుంది. కాబట్టి, ఈ సమస్యని తగ్గించుకోవాలి. అయినా సమస్య తగ్గకపోతే ముందుగా డాక్టర్‌ని కలిసి సలహాలు, సూచనలు తీసుకోవాలి. వీటివల్ల సమస్య పరిష్కారమవుతుంది.






# ఇంట్లోనే లిప్‌బామ్.. ఇలా తయారుచేసుకోండి..!









చలికాలంలో పెదవులు పొడిబారడం సహజం. లే చలికాలం.. మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా పెదవులు పొడిగా అయిపోవడం, పగలడం.. వంటివి జరుగుతూ ఉంటాయి. పెదవులకు తేమనందించడానికి, మృదువుగా ఉంచుకోవడానికి లిప్‌బామ్ అప్లై చేసుకుంటూ ఉంటాం. మరి వాటిలోని రసాయనాలు నోటిలోకి వెళితే ప్రమాదం. అయితే వాటిని ఇంట్లోనే చేసుకునే లిప్‌బామ్‌లతో మృదువుగా, తాజాగా మార్చేసుకోవచ్చు. దానిమ్మగింజలతో... మూడు పెద్ద చెంచాల దానిమ్మ గింజల రసానికి రెండు చెంచాల కొబ్బరి నూనె కలపాలి. దీన్ని గిన్నెలోకి తీసుకుని ఆరేడు నిమిషాలు చిన్న మంటపై వేడి చేయాలి. కాస్త దగ్గరపడింది అనిపించాక పాత్రలోకి తీసుకొని చల్లార్చాలి. దీన్ని లిప్‌బామ్‌లా వాడుకోవచ్చు. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టి స్టోర్ చేసుకోవచ్చు. పెద్ద చెంచా పెట్రోలియం జెల్లీని చిన్న గాజుపాత్రలోకి తీసుకోవాలి. దానికి రెండు చెంచాల బీట్‌రూట్ పొడిని కలపాలి. ఒక పాత్రలో బాగా మరిగిన వేడి నీళ్లను తీసుకొని దాంట్లో ఈ పాత్రను ఉంచి, మొత్తం కలిసేదాకా కలపాలి. తర్వాత దాన్ని ఏదైనా చిన్నపాత్రలోకి తీసుకొని ఆరనిస్తే గట్టిపడుతుంది. ఇది పెదాలకు తేమతోపాటు సహజ రంగునీ అందిస్తుంది. దీన్ని ఫ్రిజ్‌లో స్టోర్ చేసుకోవచ్చు.







కోకో పౌడర్... రెండు టీస్పూన్ల పెట్రోలియం జెల్లీని డబుల్ బాయిలింగ్ పద్ధతిలో వేడిచేయాలి. దీనికి చెంచా కోకో పౌడర్ కలిపి కొన్ని సెకన్లు చెంచాతో తిప్పాలి. పొడి డబ్బాలోకి తీసి చల్లారనిచ్చి ఫ్రిజ్‌లో ఉంచి వాడుకోవచ్చు. కోకోపౌడర్‌లో పెదవులను సంరక్షించే సహజ గుణాలున్నాయి. ఇది పెదవులు నల్లగా మారకుండా చూసుకుంటుంది. రోజా రేకలు... టీస్పూన్ పెట్రోలియం జెల్లీని డబుల్ బాయిలింగ్ పద్ధతిలో కొన్ని సెకన్లు వేడిచేసి, అందులో రోజా రేకల చూర్ణం వేసి కలపాలి. నిమిషం తర్వాత దింపేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడే ఏదైనా పాత్రలోకి తీసుకోవాలి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టి స్టోర్ చేసుకోవచ్చు. పెద్ద చెంచా పెట్రోలియం జెల్లీని చిన్న గాజుపాత్రలోకి తీసుకోవాలి. దానికి రెండు చెంచాల బీట్‌రూట్ పొడిని కలపాలి. ఒక పాత్రలో బాగా మరిగిన వేడి నీళ్లను తీసుకొని దాంట్లో ఈ పాత్రను ఉంచి, మొత్తం కలిసేదాకా కలపాలి.గులాబీలోని గుణాలు పెదాలకు పోషణను అందించి మంచి రంగును అందిస్తాయి. షియా బటర్.. టేబుల్ స్పూన్ చొప్పున షియా బటర్, బీస్ వ్యాక్స్‌లను ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఈ మిశ్రమానికి రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె చేర్చి డబుల్ బాయిలింగ్ పద్ధతిలో వేడి చేయాలి. కరిగేవరకూ ఈ మిశ్రమాన్ని గరిటెతో తిప్పుతూ ఉండాలి. టీస్పూన్ పెట్రోలియం జెల్లీని డబుల్ బాయిలింగ్ పద్ధతిలో కొన్ని సెకన్లు వేడిచేసి, అందులో రోజా రేకల చూర్ణం వేసి కలపాలి. నిమిషం తర్వాత దింపేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడే ఏదైనా పాత్రలోకి తీసుకోవాలి.తర్వాత దాన్ని కిందకి దింపి మూత ఉన్న చిన్న గాజు డబ్బాలో పోయాలి. చివరగా ఈ ద్రవానికి రెండు చుక్కల రోజ్ ఆయిల్‌ని కూడా చేర్చి...చల్లారనిస్తే సరి. నేచురల్ లిప్‌బామ్ తయారైపోతుంది.



# తమన్నా మరో ప్రత్యేక గీతం

క్రేజీ ఐటమ్ సాంగ్స్‌కి తమన్నా కేరాఫ్ అడ్రస్‌గా మారడం తెలిసిందే. ముఖ్యంగా "జైలర్, స్త్రీ-2" చిత్రాలలో భాటియా చేసిన సాంగ్స్ సదరు చిత్రాలు సాధించిన సంచలన విజయాలలో కీలక పాత్ర పోషించడంతో ఆమె స్పెషల్ సాంగ్స్‌కు క్రేజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో అజయ్ దేవగన్ "రైడ్-2" చిత్రంలో తమన్నాతో ఓ ప్రత్యేక గీతం చిత్రీకరిస్తున్నారు. మే 1న ఈ చిత్రం విడుదల కానుంది!!



# ప్రతినాయకుల ప్రణయగీతం


హీరో హీరోయిన్లే కాదు... విలన్లు కూడా ప్రేమ పాటలు పాడుకుంటే ఎలా ఉంటుంది? ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచే వినూత్నమైన ఈ ప్రయత్నం మా సినిమాలో చూడొచ్చని చెబుతున్నారు బాబ్జీ. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పోలీస్ వారి హెచ్చరిక'. సన్నీ అఖిల్, అజయ్ ఘోష్, రవి కాలే, గిడ్డేశ్ ప్రధాన పాత్రధారులుగా నటించారు. బెల్లి జనార్ధన్ నిర్మాత. ఈ చిత్రంలోని ప్రేమ గీతాన్ని ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ బుధవారం విడుదల చేశారు. ఇది ప్రతినాయకుల పాడుకునే ప్రేమగీతం కావడం విశేషం. నటుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "విలన్లు పాడుకునే డ్యూయెట్ ఓ కొత్త కాన్సెప్ట్. ఈ సినిమా తర్వాత ఇదొక ట్రెండ్ అవుతుందని నా నమ్మకం" అన్నారు.



# విధ్వంసకర నేలపైకి...

వచ్చే ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన చిత్రాలు తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. అందులో ఒకటి ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కలయికలో రూపొందుతున్న చిత్రం. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ నిర్మిస్తోన్న ఈ సినిమా గురించి ఓ కీలకమైన విషయాన్ని పంచుకుంది చిత్రబృందం. విధ్వంసకర నేలపైకి అడుగు పెడుతున్నారంటూ ఈ నెల 22 నుంచి ఎన్టీఆర్ ఈ సినిమా సెట్లోకి రానున్న సంగతిని బయట పెట్టింది. వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా చిత్రీకరణ చాలా రోజుల కిందటే ప్రారంభమైంది. ఎన్టీఆర్ లేకుండా, ఇతర తారాగణంపై ప్రశాంత్ నీల్ కొన్ని సన్నివేశాల్ని చిత్రీకరించారు. ఇక ఎన్టీఆర్ అడుగు పెట్టారంటే చిత్రీకరణ మరింతగా ఊపందుకుంటుంది. ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు. బరువు తగ్గి బాగా నాజూగ్గా కనిపిస్తున్నారు. 'దేవర' తర్వాత ఎన్టీఆర్... 'సలార్' తర్వాత ప్రశాంత్ నీల్ కలిసి చేస్తున్న చిత్రమిది.

లిటిల్ వారియర్... ధైర్యంగా ఉండు: సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడటంపై విచారం వ్యక్తం చేశారు అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్. ఈ సంఘటన గురించి తెలిసి ఎంతో బాధపడ్డానని, తను





త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టుగా ఎక్స్ ద్వారా ఓ పోస్ట్‌ని పంచుకున్నారు. లిటిల్ వారియర్, ధైర్యంగా ఉండు... అంటూ మార్క్‌ని ఉద్దేశించి వ్యాఖ్య చేశారు ఎన్టీఆర్. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ కథానాయకుడు పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడైన మార్క్ శంకర్ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా సింగపూర్‌లోని ఓ పాఠశాలలో చేరగా, అందులో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మంగళవారం పవన్‌కల్యాణ్‌తోపాటు, చిరంజీవి దంపతులు సింగపూర్ బయల్దేరి వెళ్లారు.



# 'ఆ క్షణంలో అమ్మ ఆనందం మాటల్లో వర్ణించలేనిది': కల్యాణ్‌రామ్

"ప్రాణాన్ని పణంగా పెట్టి జన్మనివ్వడంతోపాటు... ఏమీ ఆశించకుండా జీవితాంతం మన కోసమే పరితపిస్తుంది అమ్మ. అలాంటి స్త్రీమూర్తి కోసం ఎంత త్యాగం చేసినా తక్కువే. వాళ్లని గౌరవించుకోవడం, కాపాడుకోవడం మనందరి బాధ్యత. అదే మా సినిమా" అన్నారు కల్యాణ్‌రామ్. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. విజయశాంతి ముఖ్య పాత్రని పోషించారు. సయీ మంజ్రేకర్ నాయిక. ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి అశోక క్రియేషన్స్ పతాకంపై అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకుడు. ఈ చిత్రం ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకొస్తోంది. 'ముచ్చటగా బంధాలే...' అంటూ సాగే ఈ చిత్రంలోని పాటని బుధవారం రాత్రి చిత్తూరులో విడుదల చేశారు. అజనీశ్ లోక్‌నాథ్ స్వరపరిచిన ఈ పాటని రఘురామ్ రచించారు. హరిచరణ్ ఆలపించారు. వేడుకని ఉద్దేశించి కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ "పండగ వచ్చినా, సెలవు వచ్చినా మనం ఆలస్యంగా లేస్తాం కానీ, మనం లేచేసరికి అన్నీ సిద్ధం చేస్తుంటారు అమ్మ. బిడ్డల భవిష్యత్తు కోసం నిరంతరం పనిచేసే అమ్మలకు రుణపడి ఉండాలి. పొరపాటున కూడా వాళ్లపై చికాకు పడకూడదు" అన్నారు. ఈ నెల 12న విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహిస్తున్నామని, ఆ వేడుకకి తమ్ముడు ఎన్టీఆర్ హాజరవుతున్నారని చెప్పారు. వేడుకకి హాజరైన విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాల జీవితం అత్యుత్తమమైనదని, ప్రతి క్షణాన్ని ఆస్వాదించాన్నారు. అదే సమయంలో బాధ్యతగా ఉండాలని కోరారు. విజయశాంతి మాట్లాడుతూ "విలువలు తెలిసిన మనిషి కల్యాణ్‌రామ్. ఎన్టీఆర్ మనవడు కదా ఆ క్రమశిక్షణ ఎక్కడికిపోతుంది? ఇందులో అద్భుతంగా నటించాడు" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీ మోహన్‌తో పాటు రావూరి వెంకటస్వామి, రావూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నప్పకు కంగ్రాట్స్ చెప్పిన యోగి ఆదిత్యనాధ్



కన్నప్ప టీం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. మోహన్ బాబు, విష్ణు, ప్రభుదేవా వంటి వారు యూపీ సీఎంను కలిశారు. కన్నప్ప టీంను యూపీ సీఎం సాదర స్వాగతాలతో ఆహ్వానించారు. యూపీ సీఎం ఆతిథ్యానికి కన్నప్ప టీం ఫిదా అయింది. ప్రముఖ చిత్రకారుడు రమేష్ గొరిజాల గీసిన చిత్రపటాన్ని యూపీ సీఎంకు మోహన్ బాబు బహూకరించారు. అనంతరం కన్నప్ప రిలీజ్ డేట్ పోస్టర్‌ను యూపీ సీఎం ఆదిత్య నాథ్ రిలీజ్ చేసి అభినందించారు.

జూన్ 27న కన్నప్ప చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు కన్నప్ప సినిమా నిర్మించారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్ వంటి భారీ



# అందుకే జయలలితకు వ్యతిరేకంగా మాట్లాడా

దివంగత ముఖ్యమంత్రి జయలలిత కారణంగా ఒక రోజు రాత్రి తనకు నిద్ర పట్టలేదని ప్రముఖ తమిళ నటుడు రజనీకాంత్ అన్నారు. దివంగత మాజీ మంత్రి, సత్య మూవీస్ వ్యవస్థాపకుడు, నిర్మాత ఆర్.ఎం.వీరప్పన్ తొలి వర్ధంతి సందర్భంగా సత్య మూవీస్ ఓ డాక్యుమెంటరీని విడుదల చేసింది. అందులో ఆర్.ఎం.వీరప్పన్‌తో తమ స్మృతులను ముఖ్యమంత్రి స్టాలిన్, రజనీకాంత్ పంచుకున్నారు. రజనీకాంత్ మాట్లాడుతూ... తనపై అభిమానం చూపిన అతికొద్ది మందిలో ఆర్.ఎం.వీరప్పన్ ఒకరన్నారు. 'బాషా' వందరోజుల వేడుకల్లో బాంబు సంస్కృతి గురించి మాట్లాడానని తెలిపారు. ఆ వేదికపై చిత్ర నిర్మాత, నాటి మంత్రి ఆర్.ఎం.వీరప్పన్ కూడా ఉన్నారని పేర్కొన్నారు. ఓ మంత్రి ఉండగా అలా మాట్లాడకూడదనే స్పష్టత అప్పట్లో తనకు లేదన్నారు. వేదికపై ఉండీ తన వ్యాఖ్యలను అడ్డుకోలేదనే ఆగ్రహంతో ఆయన్ను నాటి ముఖ్యమంత్రి జయలలిత మంత్రి పదవి నుంచి తొలగించారని, తన వల్లే ఇలా జరిగిందని ఆ రాత్రంతా తనకు నిద్రపట్టలేదని తెలిపారు. మరుసటి రోజు ఆయనకు ఫోన్ చేసి క్షమాపణ కోరగా 'ఇదేముందిలే'

అంటూ చాలా సింపుల్‌గా తీసుకుని మాట్లాడారని పేర్కొన్నారు. ఈ విషయం గురించి నేరుగా జయలలితతో మాట్లాడతానని చెప్పగా దానికి ఆయన సున్నితంగా తిరస్కరించారని తెలిపారు. ఆమె నిర్ణయం తీసుకుంటే ఎవరి మాటా వినరని, ఆమెతో మాట్లాడి మీ గౌరవాన్ని పోగొట్టుకోవడం నాకు ఇష్టంలేదని చెప్పారని పేర్కొన్నారు. జయలలితకు వ్యతిరేకంగా అప్పట్లో తాను గళం విప్పడానికి పలు కారణాలు ఉన్నా అందులో ఇది ప్రధానమైందని తెలిపారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,